TELANGANA RISING 2047

RNI.No. TELTEL/2010/32434

ఆదివారం

ఎడిటర్ : గోళ్ల రమేష్

తెలుగు దినపత్రిక

సంపుటి :12 సంచిక : 171 | గురువారం 05 నవంబర్ 2026 | హైదరాబాద్ | పేజీలు : 8 , రూ.1.00



హైదరాబాద్ అభివృద్ధిలో యాదవుల

పాత్ర కీలకం

సదర్ సమ్మేళనంలో సీఎం రేవంత్

సదర్ సమ్మేళనం అంటే యాదవుల పండుగ మాత్రమే కాదని.. తెలంగాణ ఆత్మగౌరవం అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు . 2026 నవంబర్ 4న హైదరాబాద్ ఎన్టీఆర్ స్టేడియంలో జరిగిన సదర్ సమ్మేళనంలో చీఫ్ గెస్టుగా పాల్గొన్న సీఎం.. యాదవులందరికీ సదర్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. సదర్ అద్భుతమైన కార్యక్రమం అని కొనియాడారు. యాదవ సోదరుల ఆత్మగౌరవానికి ప్రతీక అయిన సదర్ సమ్మేళనాన్ని తెలంగాణ రాష్ట్ర పండుగగా జరుపుకుంటున్నామని ఈ సందర్భంగా సీఎం అన్నారు. ప్రజాప్రభుత్వం ఏర్పడిన తర్వాత సదర్ ను రాష్ట్ర పండుగగా గుర్తించినట్లు చెప్పారు. తెలంగాణవార్తల సమీక్షహైదరాబాద్ అభివృద్ధిలో యాదవుల పాత్ర కీలకమని ఈ సందర్భంగా సీఎం కొనియాడారు.

వార్త 2లో





వలస కార్మికులందరూ తిరిగి

రండి.. బెంగాల్ సీఎం పిలుపు

పొట్టకూటి కోసం ఇతర రాష్ట్రాలకు వలస వెళ్లిన కార్మికులు తిరిగి రావాలని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి సువేందు అధికారి పిలుపునిచ్చారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా అమలవుతున్న వీబీ జీ రామ్ జీ పథకం కింద కార్మికులందరికీ 125 రోజుల పాటు కచ్చితంగా ఉపాధి కల్పిస్తామని ఆయన హామీ ఇచ్చారు. 'ఇప్పుడు వీబీ జీ రామ్ జీ పథకం అమలవుతోంది. దీని కింద కార్మికులకు కచ్చితంగా ఉపాధి కల్పిస్తాం. కాబట్టి ఇతర రాష్ట్రాలకు వలస వెళ్లిన కార్మికులంతా తిరిగి బెంగాల్‌కు రండి.

2



దీపావళి, హోలికి ఉచిత ఎల్పీజీ సిలిండర్లు: యోగి

ఓటర్ల జాబితాలో పేరులేని వారు

ఫాం 6 ద్వారా అప్లై చేసుకోవచ్చు: ఈసీ



ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ప్రక్రియ తర్వాత పబ్లిష్ అయిన ఓటరు జాబితాలో పేరు కోల్పోయిన వారు ఫాం 6 ద్వారా కొత్తగా అప్లై చేసుకోవచ్చని ఎన్నికల సంఘం (ఈసీ)తెలిపింది. అలాంటి వారు అంతకుముందు ఓటర్లుగా నమోదై ఉన్నా కూడా కొత్తగా దరఖాస్తు చేసుకోవచ్చని ఈసీ స్పష్టం చేసింది. ఈ మేరకు అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు ఈనెల 3న లేఖ రాసింది.

ఢిల్లీ నాయకుల ముందు రాష్ట్ర నేతలు

వణికిపోతున్నారు: కేటీఆర్ ఘాటు విమర్శలు

కాంగ్రెస్, బీజేపీ రెండూ తెలంగాణకు అన్యాయం చేస్తున్న పార్టీలేనని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. ఢిల్లీ నాయకుల ముందు రాష్ట్ర నేతలు వణికిపోతున్నారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ సంచులు మోసే పార్టీ అయితే.. బీజేపీ చెప్పులు మోసే పార్టీ అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ భవన్‌లో బుధవారం పలువురు నేతలు బీఆర్ఎస్‌లో చేరిన సందర్భంగా ఆయన మాట్లాడారు.అమిత్ షా హైదరాబాద్‌కు వస్తే బండి సంజయ్ బాడీగార్డ్‌లా వ్యవహరించారని కేటీఆర్ విమర్శించారు. ప్రియాంక గాంధీ భద్రతా సిబ్బంది ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని పక్కకు నెట్టేశారని ఆరోపించారు.

2



అగ్నివీరులకు మరో రెండేళ్లు సర్వీసు

పొడిగింపు.. కేంద్రం కీలక నిర్ణయం

అగ్నిపథ్ పథకం కింద సైన్యంలో చేరిన అగ్నివీరులకు కేంద్ర ప్రభుత్వం కీలక వెసులుబాటు కల్పించింది. ఇప్పటికే ఉన్న నాలుగేళ్ల సర్వీసుకు అదనంగా మరో రెండేళ్లు పొడిగించాలని నిర్ణయించింది. తొలి బ్యాచ్ అగ్నివీరుల పదవీకాలం ముగియనున్న తరుణంలో ఈ పరిణామం ప్రాధాన్యం సంతరించుకుంది.ఈ నిర్ణయం ప్రకారం, శాశ్వత సైనికులుగా ఎంపిక కాని మిగిలిన 75 శాతం అగ్నివీరులకు మరో రెండేళ్లు పనిచేసే అవకాశం లభించనుంది.



2

కండక్టర్ ప్రవళిక కుటుంబానికి

రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా, ఉద్యోగం: మంత్రి పొన్నం

2

వలస కార్మికులందరూ తిరిగి రండి.. బెంగాల్ సీఎం పిలుపు

ఇంటర్నెట్ డెస్క్:

పొట్టకూటి కోసం ఇతర రాష్ట్రాలకు వలస వెళ్లిన కార్మికులు తిరిగి రావాలని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి సువేందు అధికారి పిలుపునిచ్చారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా అమలవుతున్న వీబీ జీ రామ్ జీ పథకం కింద కార్మికులందరికీ 125 రోజుల పాటు కచ్చితంగా ఉపాధి కల్పిస్తామని ఆయన హామీ ఇచ్చారు. 'ఇప్పుడు వీబీ జీ రామ్ జీ పథకం అమలవుతోంది. దీని కింద కార్మికులకు కచ్చితంగా ఉపాధి కల్పిస్తాం. కాబట్టి ఇతర రాష్ట్రాలకు వలస వెళ్లిన కార్మికులంతా తిరిగి బెంగాల్‌కు రండి. సొంత రాష్ట్రంలో పని చేసుకుంటూ కుటుంబంతో కలిసి ఉండండి' అంటూ సువేందు అధికారి పేర్కొన్నారు. ఈరోజు (బుధవారం) పంచాయతీ శాఖ సమావేశానికి హాజరైన ఆయన.. వలస కార్మికుల కోసం ఈ పిలుపునిచ్చారు.పంచాయతీ శాఖ సమావేశంలో బెంగాల్ సీఎం మాట్లాడుతూ.. వీబీ జీ రామ్ జీ పథకంలో రాష్ట్రవ్యాప్తంగా 22 కోట్ల పనిదినాలను నమోదు చేసే దిశగా పనిచేస్తున్నామని అన్నారు. కేంద్రం ఇచ్చిన ఈ టార్గెట్‌ను తాము త్వరలోనే అందుకుంటామని ఆయన ధీమాగా చెప్పారు. అలాగే ఈ పథకం కోసం రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు సంయుక్తంగా రూ.12,000 కోట్ల నిధులు కేటాయించాయని వివరించారు. ఇప్పటి వరకు బెంగాల్‌లో 65.62 లక్షల పని దినాలు నమోదు చేశామని వెల్లడించారు.

ఓటర్ల జాబితాలో పేరులేని వారు ఫాం 6 ద్వారా అప్లై చేసుకోవచ్చు: ఈసీ

ఇంటర్నెట్ డెస్క్:

ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ప్రక్రియ తర్వాత పబ్లిష్ అయిన ఓటరు జాబితాలో పేరు కోల్పోయిన వారు ఫాం 6 ద్వారా కొత్తగా అప్లై చేసుకోవచ్చని ఎన్నికల సంఘం (ఈసీ)తెలిపింది. అలాంటి వారు అంతకుముందు ఓటర్లుగా నమోదై ఉన్నా కూడా కొత్తగా దరఖాస్తు చేసుకోవచ్చని ఈసీ స్పష్టం చేసింది. ఈ మేరకు అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు ఈనెల 3న లేఖ రాసింది. ఫాం 6 ద్వారా కొత్తగా అప్లై చేసినా.. చట్టపరంగా ఎలాంటి చర్యలు తీసుకోబోమని, అలా దరఖాస్తు చేసినంతమాత్రాన తప్పుడు డిక్లరేషన్ ఇచ్చినట్లు కాదని ఈసీ వివరించింది. కాగా.. కొత్తగా విడుదల చేసిన ఓటరు జాబితాలో పలువురు ఓటర్ల పేర్లు గల్లంతయ్యాయి. దీంతో అలాంటి వారు కొత్తగా దరఖాస్తు చేసుకోవడానికి సందేహిస్తున్నారు. ఫాం 6 ద్వారా అప్లై చేస్తే తమను ఓటరు జాబితాలో మొదటిసారిగా చేరుస్తారన్న సందేహం వారిలో నెలకొంది. ఈ నేపథ్యంలో ఈసీ క్లారిటీ ఇచ్చింది.ఓటరు జాబితాలో పేరులేని వారు కొత్తగా దరఖాస్తు చేసుకోవాల్సిందేనని, ఇలా చేయడం వల్ల ఎలాంటి చట్టపరమైన చర్యలు తీసుకోబోమని, వారు పాత ఓటర్లు అయి ఉన్నా కూడా ఇబ్బందులు ఉండవని ఈసీ స్పష్టం చేసింది. సెక్షన్ 31 కింద ఎలాంటి చర్యలు తీసుకోరాదని అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. అయితే, దరఖాస్తుదారులు మరో పార్లమెంటరీ నియోజకవర్గంలోగానీ, అసెంబ్లీ నియోజకవర్గంలో గానీ ఓటరుగా నమోదై ఉండకూడదని ఈసీ తెలిపింది. కాగా.. సర్ ప్రక్రియ తర్వాత విడుదల చేసిన ఓటర్ల జాబితాలో చాలా మంది ఓటర్ల పేర్లు గల్లంతయ్యాయని భారీగా విమర్శలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో ఈసీ ఈ మేరకు ఒక క్లారిటీ ఇచ్చింది.

దీపావళి, హోలికి ఉచిత ఎల్పీజీ సిలిండర్లు: యోగి

ఇంటర్నెట్ డెస్క్:

వచ్చే ఏడాది ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఇప్పటినుంచే ఓటర్లను ఆకట్టుకునేందుకు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ప్రయత్నాలు ప్రారంభించారు. ప్రధానమంత్రి ఉజ్వల యోజన కింద అర్హులైన పేద కుటుంబాలకు దీపావళి, హోలీ పండుగల సందర్భంగా ఒక్కో ఎల్పీజీ సిలిండర్‌ను ఉచితంగా అందిస్తామని ఆయన ప్రకటించారు. మంగళవారం రాష్ట్రంలో 1.89 కోట్ల మందికి పైగా లబ్ధిదారులకు గ్యాస్ సిలిండర్ రీఫిల్ సబ్సిడీ పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రకటన చేశారు. ఉజ్వల్ పథకం కింద అర్హులైన కుటుంబాలకు సిలిండర్ రీఫిల్ సబ్సిడీని అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రూ.1,500 కోట్లు కేటాయించిందని వెల్లడించారు.ప్రస్తుతం గృహ వినియోగ (డొమెస్టిక్) ఎల్పీజీ సిలిండర్ ధర రూ.983.45గా ఉందని, ఇందులో కేంద్ర ప్రభుత్వం రూ.335ను రాయితీగా అందిస్తోందని తెలిపారు. మిగిలిన రూ.648.55ను వినియోగదారులు చెల్లించాల్సి ఉంటుందని వివరించారు. పండుగల సందర్భంగా ఉచితంగా అందించే సిలిండర్ వల్ల పేద కుటుంబాలపై ఆర్థిక భారం తగ్గుతుందని, ఆ డబ్బుతో దీపావళికి స్వీట్లు, దీపాలు కొనుగోలు చేసుకోవచ్చని అన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్‌పై ఆయన విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో గ్యాస్ కనెక్షన్ పొందేందుకు ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొనేవారని, తమ ప్రభుత్వం పేద కుటుంబాలకు ఉచితంగా గ్యాస్ కనెక్షన్లు అందించిందని యోగి వ్యాఖ్యానించారు. అలాగే ఈనెల 7న అయోధ్యలో నిర్వహించనున్న దీపోత్సవ్ కార్యక్రమం సామాజిక ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. దీపోత్సవ్ ఏర్పాట్లను సమీక్షించేందుకు యోగి అయోధ్యను సందర్శించనున్నారు.

కరీంనగర్, వరంగల్ మధ్య 16 డీలక్స్ బస్సులు

హనుమకొండ: కరీంనగర్ నుంచి వరంగల్‌కు 16 డీలక్స్ నాన్‌స్టాప్ బస్సుల సేవలు మంగళవారం నుంచి ప్రారంభమయ్యాయి. ప్రయాణికులకు వేగవంతమైన రవాణా సౌకర్యం కల్పించే లక్ష్యంతో ఈ సర్వీస్‌లను అందుబాటులోకి తీసుకొచ్చారు. ఉద యం 6 గంటల నుంచి



రాత్రి 10 గంటల వరకు ఈ బస్సులు రాకపోకలు సాగనున్నాయి. ఈ డీలక్స్ నాన్‌స్టాప్ బస్సుల్లో మహిళలకు మహాలక్ష్మి పథకం కింద ఉచిత ప్రయాణ సౌకర్యం వర్తించదు. సాధారణ బస్సులతో పోలిస్తే డీలక్స్ నాన్ స్టాప్ సర్వీసుల్లో ప్రయాణ సమయం తగ్గనుంది. డిపోలో 115 బస్సులు వరంగల్ -2 డిపో పరిధిలో ప్రస్తుతం కొత్త సర్వీస్‌లతో కలిపి మొత్తం 115 బస్సులు అందుబాటులో ఉన్నాయి.

హైదరాబాద్ అభివృద్ధిలో యాదవుల పాత్ర కీలకం

సదర్ సమ్మేళనంలో సీఎం రేవంత్



సదర్ సమ్మేళనం అంటే యాదవుల పండుగ మాత్రమే కాదని.. తెలంగాణ ఆత్మగౌరవం అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు . 2026 నవంబర్ 4న హైదరాబాద్ ఎన్టీఆర్ స్టేడియంలో జరిగిన సదర్ సమ్మేళనంలో చీఫ్ గెస్టుగా పాల్గొన్న సీఎం.. యాదవులందరికీ సదర్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. సదర్ అద్భుతమైన కార్యక్రమం అని కొనియాడారు. యాదవ సోదరుల ఆత్మగౌరవానికి ప్రతీక అయిన సదర్ సమ్మేళనాన్ని



తెలంగాణ రాష్ట్ర పండుగగా జరుపుకుంటున్నామని ఈ సందర్భంగా సీఎం అన్నారు. ప్రజాప్రభుత్వం ఏర్పడిన తర్వాత సదర్‌ను రాష్ట్ర పండుగగా గుర్తించినట్లు చెప్పారు. తెలంగాణవార్తల సమీక్షహైదరాబాద్ అభివృద్ధిలో యాదవుల పాత్ర కీలకమని ఈ సందర్భంగా సీఎం కొనియాడారు. గోల్కొండ కోట గతంలో కొల్లకొండ కోట అని గుర్తు చేశారు. గోల్కొండ కోట, కాకతీయ రాజవంశం కాలం నాటి నుంచి హైదరాబాద్ అభివృద్ధిలో యాదవ రాజులు, యాదవ సోదరుల కృషి మరవరానిదని కొనియాడారు. చదువు, ఉద్యోగాలు, వ్యాపారాల కోసం దేశం నలుమూలల నుంచి హైదరాబాద్ వచ్చిన ప్రతి ఒక్కరినీ యాదవ సోదరులు కలుపుకొని పోయారని అన్నారు. కాలేజీ రోజుల నుంచే దీపావళి సమయంలో సదర్ వేడుకల వైభవాన్ని చూస్తున్నానని.. ఇది నగరానికి ఎంతో శోభనిస్తుందని కొనియాడారు. తేజస్వి యాదవ్, ధర్మేంద్ర యాదవ్, ఇతర నేతలకు కార్యక్రమం దిగ్విజయం చేసిన స్థానిక యాదవ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

అగ్నివీరులకు మరో రెండేళ్లు సర్వీసు పొడిగింపు.. కేంద్రం కీలక నిర్ణయం

నాలుగేళ్ల తర్వాత బయటకు వెళ్లాల్సిన 75 శాతం మందికి వెసులుబాటు

పొడిగింపు తర్వాతా శాశ్వత సర్వీసుకు అవకాశం

ప్రతిభ ఆధారంగా శాశ్వత నియామకాలు

రాత పరీక్ష తర్వాతే శారీరక పరీక్ష.. నైపుణ్య ధ్రువపత్రాలు

తొలి బ్యాచ్ సర్వీసు గడువు డిసెంబరులో ముగింపు

అగ్నిపథ్ పథకం కింద సైన్యంలో చేరిన అగ్నివీరులకు కేంద్ర ప్రభుత్వం కీలక వెసులుబాటు కల్పించింది. ఇప్పటికే ఉన్న నాలుగేళ్ల సర్వీసుకు అదనంగా మరో రెండేళ్లు పొడిగించాలని నిర్ణయించింది. తొలి బ్యాచ్ అగ్నివీరుల పదవీకాలం ముగియనున్న తరుణంలో ఈ పరిణామం ప్రాధాన్యం సంతరించుకుంది.ఈ నిర్ణయం ప్రకారం, నాలుగేళ్ల సేవ తర్వాత సాధారణ విధానంలో శాశ్వత సైనికులుగా ఎంపిక కాని మిగిలిన 75 శాతం అగ్నివీరులకు మరో రెండేళ్లు పనిచేసే అవకాశం లభించనుంది. ఈ పొడిగించిన సేవ పూర్తయ్యాక కూడా ప్రతిభ ఆధారంగా సాధారణ సైనిక విభాగంలో చేరేందుకు అవకాశం కల్పిస్తామని చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ జనరల్ ఎన్.ఎస్. రాజా సుబ్రమణి వెల్లడించారు.అగ్నిపథ్ పథకం 2022లో ప్రారంభమైంది. ప్రస్తుతం ఈ పథకం కింద సైన్యం, నౌకాదళం, వాయుసేనల్లో నాలుగేళ్ల కాలానికి నియామకాలు చేపడుతున్నారు. ఈ గడువు ముగిసిన తర్వాత ప్రతి బ్యాచ్‌లో గరిష్ఠంగా 25 శాతం మందిని ప్రతిభ, సైనిక దళాల అవసరాల ఆధారంగా సాధారణ సర్వీసులో కొనసాగించే అవకాశం ఉంది. మిగిలినవారు విధుల నుంచి వైదొలగాల్సి వచ్చేది. తాజా నిర్ణయంతో వారికి అదనపు సేవా అవకాశం లభించనుంది. నియామక ప్రక్రియలోనూ మార్పులు ప్రకటించారు. ఇకపై శారీరక పరీక్షకు ముందుగా రాత పరీక్ష నిర్వహించనున్నారు. సైన్యంలో పనిచేసిన సమయంలో అగ్నివీరులు పొందిన శిక్షణ, నైపుణ్యాలను గుర్తిస్తూ ధ్రువపత్రాలు కూడా అందించనున్నారు. తొలి బ్యాచ్‌లో సుమారు 18 వేల మంది అగ్నివీరుల నాలుగేళ్ల సర్వీసు గడువు 2026 డిసెంబరులో ముగియనుండటంతో ఈ నిర్ణయం ప్రాధాన్యం సంతరించుకుంది.

ఢిల్లీ నాయకుల ముందు రాష్ట్ర నేతలు వణికిపోతున్నారు: కేటీఆర్ ఘాటు విమర్శలు

కాంగ్రెస్, బీజేపీ రెండూ తెలంగాణకు అన్యాయం చేస్తున్న పార్టీలేనని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. ఢిల్లీ నాయకుల ముందు రాష్ట్ర నేతలు వణికిపోతున్నారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ సంచులు మోసే పార్టీ అయితే.. బీజేపీ చెప్పులు మోసే పార్టీ అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ భవన్‌లో బుధవారం పలువురు నేతలు బీఆర్ఎస్‌లో చేరిన సందర్భంగా ఆయన మాట్లాడారు.అమిత్ షా హైదరాబాద్‌కు వస్తే బండి సంజయ్ బాడీగార్డ్‌లా వ్యవహరించారని కేటీఆర్ విమర్శించారు. ప్రియాంక గాంధీ భద్రతా సిబ్బంది ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని పక్కకు నెట్టేశారని ఆరోపించారు. కేంద్ర మంత్రి హోదాలో ఉన్న బండి సంజయ్ కరీంనగర్ ప్రజల గౌరవాన్ని దిగజార్చవద్దని హితవు పలికారు. తనకంటే చిన్నవాడైన అమిత్ షాకు రాంచందర్‌రావు కాళ్లకు నమస్కరించడమేంటని ప్రశ్నించారు.అమిత్ షా తెలంగాణకు వచ్చి చేతులు ఊపుకుంటూ వెళ్లిపోయారని, రాష్ట్రానికి ఏం ఇచ్చారని కేటీఆర్ నిలదీశారు. ఒక్క మెట్రో ప్రాజెక్టు, జాతీయ ప్రాజెక్టు లేదా విద్యాసంస్థనైనా మంజూరు చేశారా అని ప్రశ్నించారు. రేవంత్‌రెడ్డి తరచూ ఢిల్లీ పర్యటనలు చేస్తూ రాజకీయ ప్రయోజనాల కోసమే తాపత్రయపడుతున్నారని విమర్శించారు. వారానికి రెండుసార్లు ఢిల్లీకి వెళుతూ ఆయన 'ఈఎంఐ ముఖ్యమంత్రి'గా మారిపోయారని ఎద్దేవా చేశారు. అడవులు నరికే వీరప్పన్‌ను అటవీశాఖ మంత్రిని చేసినట్లుగా.. భూములు అమ్మే బ్రోకర్‌ను ముఖ్యమంత్రిని చేస్తే ఎలా ఉంటుందో అలా ఉందని రేవంత్‌రెడ్డిని ఉద్దేశించి వ్యాఖ్యానించారు.

కండక్టర్ ప్రవళిక కుటుంబానికి రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా, ఉద్యోగం: మంత్రి పొన్నం

ప్రయాణికురాలి దాడిలో గాయపడిన మహిళా కండక్టర్ ప్రవళిక మృతి

మృతురాలి తల్లికి ఉద్యోగం, ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని పొన్నం హామీ

ఉస్మానియా మార్చురీ వద్ద ప్రవళిక మృతదేహానికి నివాళి అర్పించిన మంత్రి



ప్రయాణికురాలి దాడిలో తీవ్రంగా గాయపడి మృతి చెందిన టీజీఎస్ఆర్టీసీ మహిళా కండక్టర్ గుండ్ల ప్రవళిక (24) కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఈ మేరకు హామీ ఇచ్చారు. ప్రభుత్వం, ఆర్టీసీ తరఫున కలిపి రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా, ప్రవళిక తల్లికి ప్రభుత్వ ఉద్యోగం, ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయనున్నట్లు తెలిపారు.హైదరాబాద్‌లోని ఉస్మానియా ఆసుపత్రి మార్చురీ వద్ద ప్రవళిక మృతదేహానికి మంత్రి నివాళులర్పించారు. అనంతరం ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రవళిక కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం మిట్టగూడెం వద్ద అక్టోబర్ 25న ఈ దారుణ ఘటన చోటుచేసుకుంది. టికెట్ డబ్బుల చిల్లర విషయమై ప్రయాణికురాలు మౌనికతో జరిగిన గొడవలో... ప్రవళికను కదులుతున్న బస్సు నుంచి కిందకు తోసేయడంతో ఆమె వెనుక చక్రాల కింద పడి తీవ్రంగా గాయపడ్డారు. పది రోజులుగా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ నిన్న రాత్రి ఆమె కన్నుమూశారు. ఈ ఘటనపై ఇప్పటికే నిందితురాలైన ప్రయాణికురాలిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

సింగరేణి డిస్మిస్డ్ ఉద్యోగులకు మరో అవకాశం

కాకతీయఖని(భూపాలపల్లి):

భూపాలపల్లి సింగరేణి ఏరియాలో డిస్మిస్డ్ ఉద్యోగులకు సంస్థ మరో అవకాశం కల్పించిందని ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. గైర్హాజరు కారణంగా 2023 నుంచి 2025 మధ్య విధుల నుంచి తొలగింపునకు గురైన వారిని తిరిగి ఉద్యోగంలోకి తీసుకునేందుకు సంస్థ సిద్ధమైనట్టు పేర్కొన్నారు. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు సంస్థ వెల్లడించిందని తెలిపారు.ఇందుకు హైపవర్ కమిటీ ఏర్పాటు చేసిందని పేర్కొన్నారు. 2026 ఏప్రిల్ నాటికి 46ఏళ్ల వయసు కలిగి ఉండటంతో పాటు గత ఐదేళ్లలో ఏవైనా రెండేళ్లలో కనీసం 100 మస్టర్లు పూర్తి చేసిన వారు ఈ పునఃనియామకానికి అర్హులని పేర్కొన్నారు. అభ్యర్థులు వైద్యపరంగా ఫిట్‌గా ఉండా లలని, ఈనెల 14లోగా దరఖాస్తులు సమర్పించాలని సూచించారు.

ఉద్యమకారుడు లక్ష్మారెడ్డి భౌతికకాయానికి రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వరరావు నివాళి





?(ఆత్మకూరు – అన్వేషనేత్రం దినపత్రిక, నవంబర్ 04, 2026)

?ఆత్మకూరు మండలం గూడెపాడు గ్రామానికి చెందిన ప్రముఖ తెలంగాణ ఉద్యమకారుడు పోరెడ్డి లక్ష్మారెడ్డి అకస్మిక మరణం పట్ల తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వరరావు తీవ్ర సంతాపాన్ని ప్రకటించారు. లక్ష్మారెడ్డి మృతి చెందిన విషయం తెలుసుకున్న ఆయన బుధవారం గూడెపాడు గ్రామానికి చేరుకుని, లక్ష్మారెడ్డి భౌతికకాయానికి పూలమాల వేసి అశ్రునయనాలతో నివాళులర్పించారు. అనంతరం శోకసంద్రంలో ఉన్న మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి, తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేసి ఓదార్చారు. ?ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో లక్ష్మారెడ్డి చేసిన సేవలు, పోరాటాలు ఎంతో స్మరణీయమని నాగుర్ల వెంకటేశ్వరరావు ఈ సందర్భంగా కొనియాడారు.

?ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇర్సపల్ల సదానందం, ఆత్మకూరు మండల అధ్యక్షుడు మహమ్మద్ బాబుమియా (చిరు), మండల ప్రధాన కార్యదర్శి దొంకదువ్వ రాజన్న, మాజీ ఎంపీటీసీ బీరం రజనీకర్ రెడ్డి, నాయకులు అంకతి రవి, మంద ఎల్లయ్య, భాషబోయిన సాగర్, భాస్కర్, వీరేశం, సారా రాజు, సెల్పూరి రాజేందర్, బలభద్ర కిషోర్, వంగర సమ్మయ్య, దేవేందర్, లింగమూర్తి, పాలకుర్తి మల్లయ్య, బలభద్ర రవి, నమతాబాజీ సుమన్, బలభద్ర రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల్లో ప్రజలకిచ్చిన హామీలను నెరవేరుస్తున్నాం: వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

?(కాజీపేట – అన్వేషనేత్రం దినపత్రిక, నవంబర్ 04, 2026)

?వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని కాజీపేట ప్రాంత అభివృద్ధికి ఇచ్చిన హామీలను దశలవారీగా నెరవేరుస్తున్నామని స్థానిక ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తెలిపారు. బుధవారం కాజీపేటలోని 47, 62వ డివిజన్ల పరిధిలో పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్సీ కాలనీల్లో రోడ్లు, మౌలిక సదుపాయాల కల్పనతో పాటు వివిధ అభివృద్ధి పనులను నేరుగా పరిశీలించారు. ?అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే





మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నిబద్ధతతో అమలు చేస్తున్నామని, ఎస్సీ కాలనీలు, మురికివాడలు, వెనుకబడిన ప్రాంతాల పురోగతికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు. కేవలం ఉత్తర్వులు జారీ చేయడం, కొబ్బరికాయలు కొట్టి శిలాఫలకాలకే పరిమితం కాకుండా ప్రారంభించిన ప్రతి పనిని విజయవంతంగా పూర్తి చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. తమ పరిధిలో చేపట్టిన పనుల్లో ఇప్పటికే సుమారు 98 శాతం పూర్తి చేశామని, మిగిలిన పనులను కూడా వేగవంతంగా పూర్తి చేస్తున్నామని వెల్లడించారు. సోమిడి నుంచి కాజీపేట పోలీస్ స్టేషన్ వరకు రహదారి అభివృద్ధి స్పష్టంగా కనిపిస్తోందని పేర్కొన్నారు. 47వ డివిజన్ ఎస్సీ కాలనీలో మిగిలిన రోడ్ల పనులకు సంబంధించి రూ.50 నుంచి రూ.60 లక్షల వరకు టెండర్ల ప్రక్రియ పూర్తయిందని, వారంలోగా పనులు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ?కాజీపేట బస్టాండ్ నిర్మాణానికి అవసరమైన స్థలంపై సమగ్ర విచారణ జరిపి నివేదిక అందించాలని జిల్లా కలెక్టర్‌ను కోరినట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. వివాదంలో ఉన్న స్థలం ప్రభుత్వ భూమిగా తేలితే ప్రజా అవసరాల కోసం ఒక్క గజం కూడా వదులుకునే ప్రసక్తి లేదని తేల్చి చెప్పారు. కాజీపేటలో బస్టాండ్ నిర్మాణం ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉందని, గతంలో పదేళ్ల పాటు అధికారంలో ఉన్నవారు ఈ సమస్యను పరిష్కరించలేకపోయారని విమర్శించారు. తమ మూడేళ్ల పాలనలో బస్టాండ్ నిర్మాణానికి స్థలాన్ని సమకూర్చేందుకు తీవ్ర కృషి చేస్తున్నామని చెప్పారు. వైఎస్సార్ నగర్‌తో పాటు కాజీపేట చౌరస్తాలో 2020లో అప్పటి పాలకులు అనుమతులు ఇచ్చిన కాంప్లెక్స్ నిర్మాణంపై, అలాగే 2026లో జారీ అయిన ఆక్యుపెన్సీ సర్టిఫికెట్‌పై సమగ్ర విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు లేఖ రాసినట్లు తెలిపారు. ?పేదల ఇళ్ల అంశాన్ని రాజకీయ ప్రయోజనాలకు వాడుకోవడం సరికాదని ఎమ్మెల్యే హితవు పలికారు. ఇటీవల 42 మంది అర్హులకు ఇళ్లను అందించామని చెప్పారు. బోడగుట్ట, సమ్మయ్య నగర్, దిండయాల్ నగర్, కంచరకుంట తదితర మురికివాడల్లో మౌలిక సదుపాయాలు, అంతర్గత రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థలను విస్తృతంగా మెరుగుపరిచామని తెలిపారు. చోరబండ రాజు మాడవీధుల అభివృద్ధిలో భాగంగా రూ.30 కోట్ల నిధులతో ఆలయ అభివృద్ధి పనులు చేపడుతున్నామని, అక్కడ ఇళ్లు కోల్పోయిన బాధిత కుటుంబాలకు రెండు పడకల ఇళ్లు, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించిన విషయాన్ని గుర్తుచేశారు. కాజీపేటలో గత పదేళ్లలో జరిగిన అభివృద్ధికి, తమ మూడేళ్ల పాలనలో చేపట్టిన పనులకు మధ్య ఉన్న వ్యత్యాసాన్ని ప్రజలే బేరీజు వేసుకోవాలని, తాము జవాబుదారీతనంతో ముందుకు సాగుతామని ఆకాంక్షించారు.

డా. బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ఆర్ అండ్ బీ శాఖ ఉన్నతాధికారులతో సుదీర్ఘ సమీక్ష సమావేశం నిర్వహించిన రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి గారు.



ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న రహదారుల నిర్మాణ పనులు, హామ్ రోడ్ల పురోగతి, టిమ్స్ ఆస్పత్రులు, ఉస్మానియా జనరల్ ఆస్పత్రి, నిమ్స్ విస్తరణ, నూతన హైకోర్టు భవన నిర్మాణాలపై సమీక్షించారు. ఆల్వాల్ టిమ్స్, వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రుల పనులను వేగవంతం చేసి, ఈ ఏడాదిలోనే ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.ఈ నెల 19 నుంచి 22 వరకు హైదరాబాద్ హైటెక్స్‌లో నిర్వహించనున్న 85వ ఇండియన్ రోడ్స్ కాంగ్రెస్ (×=జ) సదస్సు ఏర్పాట్లపై ప్రత్యేకంగా సమీక్షించారు. కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ గారు, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గారి చేతుల మీదుగా ప్రారంభం కానున్న ఈ ప్రతిష్టాత్మక సదస్సును తెలంగాణ అభివృద్ధి, సంస్కృతి, మౌలిక వసతులు, పెట్టుబడుల అవకాశాలను ప్రపంచానికి చాటే వేదికగా మలచాలని సూచించారు.సదస్సులో ప్రత్యేక తెలంగాణ పెవిలియన్ ఏర్పాటు చేయడంతో పాటు, దేశంలోని ప్రధాన నగరాల్లో విస్తృత ప్రచారం చేపట్టాలని, డిసెంబర్‌లో నిర్వహించనున్న 'ఇన్వెస్ట్ తెలంగాణ' గ్లోబల్ సమ్మిట్‌కు ఈ సదస్సును ప్రీ-సమ్మిట్‌గా వినియోగించుకోవాలని మంత్రి దిశానిర్దేశం చేశారు.85వ ×=జ వేదికగా రాష్ట్ర రహదారి నెట్‌వర్క్, రైల్వే ప్రాజెక్టులకు సంబంధించిన కీలక ప్రకటనలు వెలువడనున్న నేపథ్యంలో, ఈ సదస్సును విజయవంతం చేసి తెలంగాణ అభివృద్ధికి, పెట్టుబడుల ఆకర్షణకు కొత్త అవకాశాలు సృష్టించాలని అధికారులకు సూచించారు.

జాతీయ స్థాయి టెన్నికాయిట్ పోటీలకు ఎంపికైన ఓరుగల్లు క్రీడాకారులకు ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అభినందనలు

?(హనుమకొండ – అన్వేషనేత్రం దినపత్రిక, నవంబర్ 04, 2026)

?జమ్మూ కాశ్మీర్‌లో నిర్వహించనున్న జాతీయ స్థాయి టెన్నికాయిట్ పోటీలకు ఎంపికైన ఉమ్మడి వరంగల్ జిల్లా క్రీడాకారులను వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అభినందించారు. హైదరాబాద్‌లోని అంబర్‌పేట క్రీడా మైదానంలో నవంబర్ 1న నిర్వహించిన రాష్ట్రస్థాయి అండర్-18 బాలబాలికల టెన్నికాయిట్ పోటీల్లో ఓరుగల్లు క్రీడాకారులు విజయకేతనం ఎగురవేశారు. ఈ పోటీల్లో వరంగల్‌కు చెందిన



బాలురు మొదటి స్థానం నుంచి ఎనిమిదో స్థానం వరకు, బాలికలు ఐదో స్థానం నుంచి ఎనిమిదో స్థానం వరకు విశేష ప్రతిభ కనబరిచి విజయం సాధించారు.

?రాష్ట్రస్థాయిలో సత్తా చాటి నవంబర్ 17 నుంచి 20వ తేదీ వరకు జమ్మూ కాశ్మీర్‌లో జరగనున్న జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులు బుధవారం హనుమకొండలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నాయిని రాజేందర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా క్రీడాకారులకు పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే మాట్లాడారు. గ్రామీణ, పట్టణ ప్రాంత క్రీడాకారులు రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయికి ఎంపిక కావడం ఉమ్మడి వరంగల్ జిల్లాకు గర్వకారణమని పేర్కొన్నారు. జమ్మూ కాశ్మీర్‌లో జరిగే పోటీల్లో కూడా అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జిల్లాతో పాటు రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. క్రీడల్లో రాణించే యువతకు తమ ప్రభుత్వం, వ్యక్తిగతంగా తాము ఎల్లప్పుడూ పూర్తి ప్రోత్సాహం అందిస్తామని స్పష్టం చేశారు.

?జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొననున్న బాలుర విభాగంలో యశ్వంత్, వంశీకృష్ణ, సమంత, పునీత్, ఆకాష్, శ్రవణ్, సాంబశివ, సుచిత్ అలాగే బాలికల విభాగంలో జి. నవ్య, బి. జ్యోతి, టి. అక్షయ, పి. ప్రవీణ ఎంపికయ్యారు.

?ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ శ్రీమాన్, రాజాలి, కాంగ్రెస్ నాయకుడు నాయిని లక్ష్మారెడ్డి, రాష్ట్ర కోశాధికారి అలువాల రాజకుమార్, వరంగల్ జిల్లా టెన్నికాయిట్ సంఘం ప్రధాన కార్యదర్శి గోకారపు శ్యాంకుమార్, ఉమ్మడి వరంగల్ జిల్లా కోశాధికారి జహూర్, పీడీ ప్రభావతి, పీఈటీ వెన్నెల తదితరులు పాల్గొని క్రీడాకారులను అభినందించారు.



మెదక్ జిల్లా

స్థానిక ఎమ్మెల్యే రోహిత్ గారి సూచనతో మున్సిపల్ చైర్ పర్సన్ కానుగు రాధిక భూపతి రాజ్ గారు పదవ వార్డులో పర్యటించి త్రాగునీరు సమస్య డ్రైనేజీ వ్యవస్థ మరియు రోడ్డు సమస్యల గూర్చి స్థానికులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా బుడగ జంగాల ప్రాంతంలో నీటి సమస్య గూర్చి అడిగి తెలుసుకున్నారు . తదుపరి పాలిటెక్నిక్ కాలేజ్, గవర్నమెంట్ స్కూల్లో విజిట్ చేశారు అసంపూర్తిగా ఉన్న బస్తి దవాఖాన పనులను పరిశీలించారు

ఈ కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్ చింతల లక్ష్మీ దిలీప్ కుమార్ తో పాటు కౌన్సిలర్స్ నస్రిన్ బేగం, చేదలసంధ్య, పల్లె రాణి మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

బీఆర్ఎస్ విమర్శలను తిప్పికొట్టిన మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి



నాగార్జునసాగర్:

బీఆర్ఎస్ నాయకులు హాలియా మున్సిపాలిటీపై చేసిన ఆరోపణలకు నిరసనగా మున్సిపల్ కౌన్సిలర్ల ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా హాలియా మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు తాము ప్రతిపక్షంలో ఉండి అభివృద్ధి కోసం పోరాడామని, వ్యక్తిగత విమర్శలకు ఎప్పుడూ దిగలేదన్నారు.జానారెడ్డి హయాంలో నియోజకవర్గంలో వేలాది పేద కుటుంబాలకు ఇళ్లు నిర్మించి ఇచ్చారని, ప్రస్తుత ప్రభుత్వం హాలియా మున్సిపాలిటీకి 365 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసిందన్నారు. పార్టీలకు అతీతంగా అర్హులైన పేదలకు ఇళ్లు కేటాయించామని స్పష్టం చేశారుఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి సొంత నిధులతో విద్యార్థులకు దుప్పట్లు, పాఠశాలలకు బెంచీలు అందించారని గుర్తు చేశారు. నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా రూ.200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ హాస్టల్, తిరుమలగిరి మండలంలో ప్రభుత్వ కార్యాలయాల ఏర్పాటుకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారుప్రతికూల పరిస్థితుల్లోనూ చెరువులు, కాలువలకు నీరు అందించేందుకు ఎమ్మెల్యే కృషి చేశారని పేర్కొన్నారు.బీఆర్ఎస్ హయాంలో మున్సిపాలిటీల్లో ఉద్యోగాల విక్రయాలు, పథకాల లబ్ధిదారుల నుంచి డబ్బుల వసూళ్లు జరిగాయని ఆరోపిస్తూ, నిరూపించేందుకు సిద్ధంగా ఉన్నామని సవాల్ విసిరారు.నోముల భగత్ చేస్తున్న విమర్శలు అభివృద్ధిపై కాకుండా రాజకీయ ఆరోపణలకే పరిమితమయ్యాయని విమర్శించారు. కాంగ్రెస్ నాయకత్వం జానారెడ్డి సలహాలు, సూచనలతో నాగార్జునసాగర్ నియోజకవర్గ అభివృద్ధికి కట్టుబడి ఉందని తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి స్పష్టం చేశారు

నకిరేకల్ నియోజకవర్గం

ఈరోజు నకిరేకల్ మున్సిపాలిటీ కేంద్రంలోని తాటికల్ రోడ్డు ఓడ్డెర బస్తి కాలనీకి నిరుపేద కుటుంబానికి చెందిన ,ఓర్సు యల్లమ్మ మృతి చెందడంతో వారి మృత దేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన వారికి (5000)=నా ఆర్థిక సాయం అందజేసి కుటుంబాన్ని ఓదార్చిన

దైద రవీందర్ గారు

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి



ఆకలి లేని చదువులే ప్రగతికి తొలి అడుగులు

పేద విద్యార్థులు ఆకలితో కాకుండా, సంపూర్ణ ఆరోగ్యంతో మరియు ఉత్సాహంతో బడికి వచ్చినప్పుడే నాణ్యమైన విద్య అందుతుందని, తద్వారా వారి భవిష్యత్తు బంగారుమయమవుతుందని ఎమ్మెల్యే జీఎంఆర్ గారి ఆశయం

నేటి విద్యార్థుల ఆరోగ్యమే రేపటి తెలంగాణ భాగ్యరేఖ

బడి పిల్లలకు అందించే ప్రతి ముద్ద వారి మెదడుకు, శరీరానికి బలాన్ని ఇస్తుందని.. 29 లక్షల మంది విద్యార్థుల సంక్షేమమే ఈ అల్పాహార పథకం యొక్క ముఖ్య ఉద్దేశమని ఆయన బలంగా నమ్ముతారుఆకలి లేని బడులు ఆనందకరమైన చదువులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఆశయమే మా ప్రభుత్వ సంకల్పంముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ప్రవేశపెట్టిన అల్పాహార పథకం.. తెలంగాణ విద్యా రంగంలోనే ఒక నూతన విప్లవం పేద విద్యార్థుల ముఖాల్లో సంతోషం చూడటమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి లక్ష్యం.. అదే దేవరకద్రలో మా నిరంతర ఆశయం విద్యా ప్రమాణాలను పెంచడంతో పాటు, ప్రతి బిడ్డకు నాణ్యమైన పౌష్టికాహారాన్ని చేరవేయాలన్న ముఖ్యమంత్రి గారి సంకల్పాన్ని దేవరకద్ర నియోజకవర్గంలో వంద శాతం విజయవంతం చేస్తాం

-దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర



RNI.No. TELTEL/2010/32434
ఆవేదనేత్రం
ఎడిటర్ : గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

సంపాదకీయం...

‘ఓటు’పై ఏడు ప్రశ్నలు.. ఎన్నో భయాలు!



ఎన్నికలు ప్రజాస్వామ్యానికి ప్రాణం. ఓటు ప్రజాస్వామ్యానికి పునాది. ఆ ఓటు హక్కును కాపాడాల్సిన బాధ్యత ఎన్నికల సంఘానిది. ఓటర్ల జాబితాలో తప్పులు సరిదిద్దడం, మరణించినవారి పేర్లు తొలగించడం, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడం ఎన్నికల సంఘం విధులు. కానీ ఈ ప్రక్రియలోనే అర్హులైన ఓటర్ల పేర్లు తొలగిపోయే ప్రమాదం ఉంటే? లక్షలాది మంది ఓటు హక్కు ప్రశ్నార్థకమైతే? నిర్ణయాలు, ప్రమాణాలు ప్రజలకు తెలియకుండా ఉంటే? అది కేవలం పరిపాలనా సమస్య కాదు. ప్రజాస్వామ్యానికి సంబంధించిన మౌలిక ప్రశ్న. దేశవ్యాప్తంగా చేపట్టిన ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (స్పెషల్ ఇంటెన్సీవ్ రివిజన్ ఎస్ఐఆర్) ఇప్పుడు ఇలాంటి ప్రశ్నలనే ముందుకు తెస్తోంది. ఎన్నికల సంఘం సుప్రీం కోర్టుకు సమర్పించిన అఫిడవిట్, సమాచార హక్కు చట్టం కింద వచ్చిన సమాధానాలు అనేక సందేహాలకు తావిస్తున్నాయి. అక్టోబర్ 29న ఢిల్లీలోని ప్రెస్‌క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ (ఎఐఎస్ఎ) జాతీయ అధ్యక్షురాలు నేహా బోరా, ప్రముఖ ఎన్నికల విశ్లేషకుడు, స్వరాజ్ ఇండియా వ్యవస్థాపకుడు యోగేంద్ర యాదవ్, సుప్రీం కోర్టు న్యాయవాది ప్రశాంత్ భూషణ్, సమాచార హక్కు ఉద్యమకారిణి, సతర్క్ నాగరిక్ సంఘటన్ వ్యవస్థాపకురాలు, ఎన్‌సిపిఆర్ఐ వర్కింగ్ కమిటీ సభ్యురాలు అంజలి భరద్వాజ్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఏడు కీలక ప్రశ్నలను ప్రధానంగా యోగేంద్ర యాదవ్ ముందుకు తెచ్చారు. దేశవ్యాప్తంగా సర్ చేపట్టాలని నిర్ణయం ఎప్పుడు తీసుకున్నారు? ఎవరు తీసుకున్నారు? మిగిలిన ఇద్దరు ఎన్నికల కమిషనర్లకు ఎప్పుడు తెలియజేశారు? అక్టోబర్ 26న సుప్రీం కోర్టుకు సమర్పించిన అఫిడవిట్లో మూడు కీలక ఉత్తర్వులు ఏకగ్రీవంగా ఆమోదం పొందాయని ఎన్నికల సంఘం పేర్కొంది. మరి ఆ నిర్ణయాలకు సంబంధించిన ఫైళ్లు, సమావేశ వివరాలు, ఆమోద పత్రాలు ఎక్కడ ఉన్నాయి? ఎన్నికలసమాచారం చూడండి రెండో ప్రశ్న: ఫారం- 6లో మార్పులు ఎవరి ఆదేశాలతో జరిగాయి? ూశ్రీంశీ =ఘఎ - బహుముఖ ప్రతిభాశాలి డా. సత్యనారాయణ ూూఎజవతీఅంవఎవత్ మరిన్ని కనుగొనండి ఎన్నికల సమాచారం చూడండి దినపత్రికలు చదవండి స్థానిక వార్తలు చదవండి కొత్త ఓటరు నమోదుకు ఉపయోగించే ఫారం- 6 ఆన్‌లైన్ నమూనాలో అదనపు ప్రకటనను చేర్చారు. అది తప్పనిసరా? స్వచ్ఛందమా? ఆ మార్పునకు ఎవరు అనుమతి ఇచ్చారు? ఆమోదించిన నమూనాకు భిన్నంగా మార్పులు చేయడానికి అధికారిక అనుమతి ఉందా? ఈ విషయంలో ఎన్నికల సంఘం స్పష్టత ఇవ్వాలి. మూడో ప్రశ్న: ఓటర్ల పేర్లను మార్చే అధికారం ఎవరిది? ఓటర్ల జాబితాలో పేర్లు చేర్చడం, తొలగించడం ఎన్నికల నమోదు అధికారుల (ఇఆర్ఒఎస్) బాధ్యత. అయితే సాఫ్ట్‌వేర్ ద్వారా ఇతర స్థాయిల్లో జోక్యం జరిగిందా? గుజరాత్ ప్రధాన ఎన్నికల అధికారి ఇఆర్ఒలకు సాఫ్ట్‌వేర్ యాక్సెస్ కల్పించాలని కోరుతూ ఎనిమిది లేఖలు రాసినట్లు సమాచారం. మహారాష్ట్ర నుంచి కూడా ఇలాంటి లేఖలు వెళ్లినట్లు అధికారులు చెబుతున్నారు. చట్టబద్ధంగా బాధ్యత కలిగిన అధికారులకే సాంకేతిక ప్రవేశం ఎందుకు సమస్యగా మారింది? ఎన్నికలసమాచారం చూడండి ూశ్రీంశీ =ఘఎ - టెక్ రంగంలో సంక్షోభం నాలుగో ప్రశ్న: పశ్చిమబెంగాల్లో 16 లక్షల అప్పీళ్లు ఎవరు దాఖలు చేశారు? పశ్చిమబెంగాల్లో ఓటర్ల జాబితాలో పేర్ల చేర్పును సవాలు చేస్తూ సుమారు 16.1 లక్షల అప్పీళ్లు దాఖలయ్యాయి. ఎన్నికల సంఘం అఫిడవిట్ ప్రకారం, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయానికి చెందిన అధికారులు సుప్రీంకోర్టు గత ఆదేశాల ఆధారంగా తమ అధికార పరిధిలో వాటిని దాఖలు చేశారు. అయినప్పటికీ ఈ అప్పీళ్లను దాఖలు చేయాలని నిర్ణయించింది ఎవరు? వాటికి సంబంధించిన ఆధారాలు, అధికారిక వివరాలు ఏమిటి? ఈ వ్యవహారంపై పూర్తి స్పష్టత అవసరం. ఎన్నికలసమాచారం చూడండి ఐదో ప్రశ్న: లాజికల్ డిస్క్రిపెన్సీ ప్రమాణాలు ఎందుకు రహస్యంగా ఉన్నాయి? ఓటర్ల వివరాల్లో తేడాలున్నాయని పేర్కొంటూ ‘లాజికల్ డిస్క్రిపెన్సీ’ ప్రమాణాలను ఉపయోగిస్తున్నారు. ఆ ప్రమాణాలు ఏమిటి? వాటిని నిర్ణయించింది ఎవరు? ఏ సాఫ్ట్‌వేర్ ఆధారంగా పేర్లను గుర్తిస్తున్నారు? సంబంధిత ఓటర్లకు నోటీసులు ఇచ్చారా? వారి వివరణలను ఎలా పరిశీలిస్తున్నారు? ఓటు హక్కును ప్రభావితం చేసే ప్రమాణాలు ప్రజలకు తెలియాలి. ఆరవ ప్రశ్న: ఫారం-7 ద్వారా వేల సంఖ్యలో అభ్యంతరాలు ఎలా వచ్చాయి? ఓటర్ల పేర్ల తొలగింపునకు అభ్యంతరం తెలియజేయడానికి ఫారం-7 ఉపయోగిస్తారు. వేల సంఖ్యలో అభ్యంతరాలు ఒకేసారి ఎలా దాఖలయ్యాయి? ప్రభుత్వ అధికారులు ఇతరుల తరపున ఈ ఫారాలు సమర్పించవచ్చా? ప్రతి అభ్యంతరాన్ని వ్యక్తిగతంగా పరిశీలించారా? పేరు తొలగించే ముందు సంబంధిత ఓటరుకు సమాచారం ఇచ్చారా? ఏడో ప్రశ్న: సర్ పూర్తయిన తర్వాత కూడా పేర్లు ఎలా చేరుతున్నాయి? సర్ పూర్తయిన తర్వాత కూడా ఓటర్ల జాబితాలో పేర్లు చేరుతున్నాయా? ఫారం- 8 ద్వారా ఒకరి తరపున దరఖాస్తు సమర్పించినప్పుడు ఆ వ్యక్తికి తెలియజేస్తున్నారా? వారి అనుమతి లేకుండా వారి పేరుతో దరఖాస్తులు ఎలా దాఖలవుతున్నాయి? ఈ ప్రక్రియలో పారదర్శకత ఉండాలి. ఈ ప్రశ్నలకు ఎన్నికల సంఘం సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది. అంజలి భరద్వాజ్ వెల్లడించిన సమాచార హక్కు సమాధానాల ప్రకారం, దేశవ్యాప్త సర్ నిర్ణయానికి సంబంధించిన ఫైళ్లు అందుబాటులో లేవని అధికారులు తెలిపారు.

నింగినంటిన బంగారం ధరలు

ముంబయి :

భారత మార్కెట్‌లో బంగారం ధరలు ఆకాశాన్ని అంటాయి. దేశ చరిత్రలోనే ఎప్పుడూ లేని స్థాయిలో 10 గ్రాముల పసిడి ఏకంగా రూ.1,06,000 ఎగువన నమోదయ్యింది. అమెరికా అధిక టారిఫ్‌లకు తోడు డాలర్‌తో రూపాయి విలువ రికార్డ్ స్థాయిలో పతనం కావడం బంగారం ధరలకు ఆజ్యం పోస్తోంది. ఈ నేపథ్యంలోనే మంగళవారం న్యూఢిల్లీ బులియన్ మార్కెట్‌లో 99.9 శాతం స్వచ్ఛత కలిగిన 10 గ్రాముల బంగారంపై రూ.400 పెరిగి రూ.1,06,070కు చేరింది. 99.5 శాతం స్వచ్ఛత కలిగిన బంగారం ధర రూ.1,05,200గా నమోదయ్యింది. గడిచిన ఏడు సెషన్లలో ఈ లోహం ధర ఏకంగా రూ.5,900 ఎగిసింది. 2024 డిసెంబర్ 31న రూ.78,950 వద్ద నమోదయిన బంగారం.. ప్రస్తుత ఏడాదిలో ఇప్పటి వరకు రూ.34.35 శాతం పెరిగింది. మంగళవారం కిలో వెండిపై రూ.100 పెరిగి రూ.1,26,100కి చేరింది. గడిచిన మూడు సెషన్లలో కిలో వెండిపై రూ.7,100 పెరగడం గమనార్హం. ఈ ఏడాదిలో ఇప్పటి వరకు ఈ లోహం ధర ఏకంగా 40.58 శాతం ఎగిసింది. 2024 డిసెంబర్ ముగింపు నాటికి 89,700గా పలికింది. అంతర్జాతీయ మార్కెట్‌లో ఒక్క ఔన్స్ పసిడి ధర 3,477.41 డాలర్లకు చేరింది. అమెరికా టారిఫ్‌ల అనిశ్చితి, ఫెడ్ స్వతంత్రతపై ఆందోళనలు, వడ్డీ రేట్ల తగ్గింపు అంచనాలు, భౌగోళిక ఆందోళనలు బంగారు ధరలను పెంచాలని నిపుణులు భావిస్తున్నారు.



అమెరికా నుంచి నిలిచిపోయిన ఆర్డర్లు

ఆగిన వస్త్ర పరిశ్రమ ఉత్పత్తి

ప్రమాదంలో నాలుగు లక్షల ఉద్యోగాలు

దిక్కుతోచని స్థితిలో రొయ్య రైతులు

ఇది మేల్కొలుపు కావాలి :రఘురాం రాజన్

బిజినెస్ డెస్క్ :

అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఏకపక్షంగా విధించిన అదనపు టారిఫ్‌ల ప్రభావం దేశంపై తీవ్రంగా పడుతోంది. బుధవారం ఉదయం నుండి 50 శాతం టారిఫ్‌లు అమలులోకి వచ్చిన సంగతి తెలిసిందే. ఆ టారిఫ్‌లు అమలులోకి వచ్చిన 24 గంటల్లోనే (గురువారం ఉదయానికి) అనేక రంగాలు తీవ్ర కుదుపునకు గురయ్యాయి. టెక్స్‌టైల్, ఆభరణాలు, ఆటోమొబైల్, సముద్ర ఉత్పత్తులు, ఫర్నీచర్, తోలు, సిరామిక్స్, కెమికల్స్, కార్పెట్స్ తదితర రంగాలకు మన దేశం నుండి ఎగుమతులు నిలిచిపోయాయి ఈ రంగాలకు అమెరికా నుండి ఆర్డర్లు నిలిచిపోయినట్లు సమాచారం. గురువారం సాయంత్రానికి గుజరాత్ సూరత్, తిరుప్పూర్, నోయిడాలోని వస్త్ర పరిశ్రమలలో ఉత్పత్తి ఆగిపోయింది. అభరణాలు, వజ్రాల తయారీదారులు నిలిచిపోయిన స్టాక్ విక్రయాలపై దృష్టి పెట్టడంతో తాత్కాలికంగా తయారీని తగ్గించారు. ప్రత్యామ్నాయ మార్కెట్లు చూడాలని ఈ రంగాలకు చెందిన వారు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఇదే మాదిరి పరిస్థితి మరికొద్దిరోజులు కొనసాగితే దేశ వ్యాప్తంగా మూడు లక్షలమంది ఉద్యోగాలు కోల్పోయే ప్రమాదముందని అంచనా! కేంద్ర వాణిజ్య మంత్రిత్వ శాఖ వర్గాలు వెల్లడించిన సమాచారం మేరకు అధిక టారిఫ్‌లతో 48.2 బిలియన్ డాలర్ల (దాదాపు రూ.4 లక్షల కోట్ల) విలువైన ఎగుమతులపై ప్రభావం పడింది. రోజులు గడిచే కొద్ది ఇది మరింతగా పెరిగే అవకాశం ఉందని చెబుతున్నారు. ఈ పరిస్థితి భారత్‌కు మేల్కొలుపు కావాలని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) మాజీ గవర్నర్ రఘురాం రాజన్ అన్నారు. ”ఏ ఒక్క వాణిజ్య భాగస్వామిపైనా ఎక్కువగా ఆధారపడ కూడదు. అమెరికా వాణిజ్యం, పెట్టుబడులు, ఫైనాన్స్ అన్నింటినీ ఆయుధంగా మలుచుకుంటోంది.” అని ఆయన ఆన్నారు.

రొయ్యలపై 60శాతం..

రొయ్యలపై ట్రంప్ అదనంగా 50 శితం టారిఫ్ విధిస్తే ఆచరణలో అది 60శాతానికి చేరింది. 50 శాతం టారిఫ్‌లకు అదనంగా 5.76 శాతం కౌంటర్‌వెయిలింగ్ డ్యూటీ, 3.96 శాతం యాంటీ డంపింగ్ డ్యూటీలు చెల్లించాల్సి ఉండటమే దీనికి కారణం. రాష్ట్రంలో ఈ రంగంపై 40 లక్షల మందిదాకా ఆధారపడి ఉన్నారు. దేశం మొత్తంలో 241 అక్వా ఎగుమతిదారులుంటే.. అందులో 171 మంది ఆంధ్రలోనే ఉన్నారు. అమెరికా టారిఫ్‌లతో పెట్టుబడి కూడా తిరిగి వచ్చే పరిస్థితి లేదని వీరు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రత్యామ్నాయం చూపాలని, దేశీయ వినియోగం పెంచేలా చర్యలు తీసుకోవాలని వీరు కోరుతున్నారు.

వస్త్రపరిశ్రమపై తీవ్ర ప్రభావం

అధిక టారిఫ్‌లు వస్త్ర పరిశ్రమపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. ప్రధానమంత్రి మోడీ సొంత రాష్ట్రమైన గుజరాత్‌లో ఈ ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది. వస్త్ర పరిశ్రమ హబ్‌లుగా ఉన్న తిరుప్పూర్, సూరత్, నోయిడాలోని ఎగుమతి ఆధారిత టెక్స్‌టైల్, అప్పారెల్ యూనిట్లలో వాటి యాజమాన్యాలు తయారీని నిలిపివేశాయి. అమెరికాలో భారత ఉత్పత్తులు పోటీపడే పరిస్థితి లేదని ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఎక్స్‌పోర్ట్ ఆర్గనైజేషన్ (ఎఫ్ఐఇఒ) అభిప్రాయపడింది. భారతదేశ ఎగుమతుల అవకాశాలను ఇకపై వియత్నాం, బంగ్లాదేశ్ వంటి దేశాలు దక్కించుకోవచ్చని పేర్కొంది. భారత టెక్స్‌టైల్ ఎగుమతుల్లో మూడో వంతు ఒక్క అమెరికాకు వెళ్తున్నాయి. అధిక టారిఫ్‌లు దాదాపు రూ.72వేల కోట్ల విలువ చేసే ఎగుమతులపై ప్రభావం చూపాయి.

డైమాండ్ పాలిషర్ల

ఆదాయం 30 శాతం పతనం : క్రిసిల్

ట్రంప్ టారిఫ్‌లతో భారతీయ డైమండ్ పాలిషర్ల ఆదాయం 28-30 శాతం పడిపోనుందని ప్రముఖ రేటింగ్ ఎజెన్సీ క్రిసిల్ అంచనా వేసింది. రత్నాలు, ఆభరణాలపై విధించిన 50 శాతం సుంకాలతో ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2025-26లో ఈ పరిశ్రమ ఆదాయం 28-30 శాతం మేర క్షీణించి 12.50 బిలియన్ డాలర్లకు పరిమితం కావొచ్చని విశ్లేషించింది. ఇంతక్రితం ఏడాది ఈ రంగం ఆదాయం 16 బిలియన్ డాలర్లుగా ఉంది. ఈ పరిశ్రమలో ఇప్పటికే తక్కువ మార్జిన్లు ఉన్నాయని.. అధిక టారిఫ్‌లు మరింత దెబ్బతీయనున్నాయని హెచ్చరించింది. భారతీయ పాలిష్డ్ డైమాండ్ పరిశ్రమ ఆదాయంలో 80 శాతం ఎగుమతుల నుంచే వస్తోందని.. అందులోనూ అమెరికా కీలక మార్కెట్‌గా ఉందని తెలిపింది.

బంగ్లాదేశ్‌తోనూ పోటీ పడలేము : ఎఐపిసి

భారత్‌పై అమెరికా మోపిన అధిక టారిఫ్‌ల వల్ల బంగ్లాదేశ్, వియత్నాం లాంటి చిన్న దేశల ఉత్పత్తులతో పోటీ పడలేని పరిస్థితి నెలకొందనిపారిశ్రామిక వేత్తల సంఘం ఎఐపిసి ఆందోళన వ్యక్తం చేసింది. తమ క్లయింట్లు ఇతర దేశాల వైపు మొగ్గు చూపుతున్నారని, ఈ పరిస్థితి చిన్న తరహా వ్యాపారాలకు ఉపాధి నష్టాలు, ఫ్యాక్టరీ మూసివేతలు, ఆర్థిక సంక్షోభానికి దారితీయవచ్చని ఎఐపిసి హెచ్చరించింది.

6 శాతం దిగువకు జిడిపి.. : నొమురా

యుఎస్ చర్యలతో భారత జిడిపి అంచనాలు మించి పడిపోనుందని ఆర్థిక సంస్థలు హెచ్చరిస్తున్నాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో దేశ జిడిపి ఏకంగా 5.8 శాతానికే పరిమితం కావొచ్చని జపాన్‌కు చెందిన ఫైనాన్సీయల్ సంస్థ నొమురా విశ్లేషించింది.ఇంతక్రితం ఈ అంచనా 6.2 శాతంగా ఉంది. ఆర్‌బిఐ ఏకంగా 6.5 శాతం వృద్ధిని అంచనా వేసింది. దీంతో పోల్చితే నొమురా అంచనాలు తీవ్ర ఆందోళన కలిగించే విధంగా ఉన్నాయి.

ఉద్యోగాలపై ప్రభావం ఇలా

అధిక టారిఫ్‌లు ఇలాగే కొనసాగితే లక్షలాది ఉద్యోగాలు ఊడిపోవచ్చని వివిధ ఎజెన్సీలు అంచనా వేశాయి. ఒక్క టెక్స్‌టైల్ రంగంలోనే లక్ష నుంచి 1.50 లక్షల ఉద్యోగాలు పోవచ్చని విశ్లేషిస్తున్నాయి. అదే జరిగితే ఆయా కుటుంబాలపై పరోక్షంగా ఆధారపడిన ఇతర రంగాలు తీవ్ర ప్రభావితం కానున్నాయి.

RNI.No. TELTEL/2010/32434
ఆవేదనేత్రం
ఎడిటర్ : గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

బిజినెస్..

భారత్‌లో టెస్లాకు నిరాశ..!



న్యూఢిల్లీ :

అమెరికాకు చెందిన టెస్లా కంపెనీ భారత్‌లో ఆశించిన మేర ఆర్డర్లను పొందలేకపోయిందని సమాచారం. ఎలన్ మస్క్ ఆధ్వర్యంలోని ఈ కంపెనీకి ఇప్పటి వరకు 600 ఆర్డర్లు మాత్రమే వచ్చాయని రిపోర్టులు వస్తోన్నాయి. భారత్‌లో ఈ ఏడాది జులై మధ్యలో టెస్లా మోడల్ వై కార్‌ను 70,000 డాలర్లు (దాదాపు రూ.59 లక్షలు)కు విడుదల చేసిన విషయం తెలిసిందే. దీనికి 600 కంటే కొంచెం ఎక్కువ ఆర్డర్లు మాత్రమే వచ్చాయని బ్లూమ్‌బెర్గ్ న్యూస్ రిపోర్ట్ చేసింది. ఇది కంపెనీ అంచనాల కంటే చాలా తక్కువ. ఈ సంవత్సరం 350-500 కార్లను షిప్ చేయాలని భావిస్తోంది. మొదటి బ్యాచ్ యూనిట్లు షాంగై నుంచి ఈ నెలలో ప్రారంభంలో రానున్నాయని తెలుస్తోంది. డెలివరీలు ముంబయి, ఢిల్లీ, పూణే, గురుగ్రామ్ నగరాలకు మాత్రమే పరిమితం చేసింది.


బంధన్ ఎంఎఫ్ నుంచి కొత్త ఫండ్

హైదరాబాద్ : బంధన్ మ్యూచువల్ ఫండ్ తొలిసారి సెక్టార్ లీడర్స్ ఇండెక్స్ ఫండ్ అయినటువంటి బంధన్ బిఎస్ఇ ఇండియా సెక్టార్ లీడర్స్ ఇండెక్స్ ఫండ్‌ను ప్రారంభించినట్లు తెలిపింది. ఈ ఓపెన్ ఎండెడ్ స్కీమ్ బిఎస్ఇ 500 ఇండెక్స్‌లోని 21 రంగాల్లోని అగ్రశ్రేణి మూడేసి చొప్పున కంపెనీలపై దృష్టితో పని చేస్తుందని పేర్కొంది. ఈ కొత్త ఫండ్ సెప్టెంబర్ 3 నుండి 17 వరకు తెరిచి ఉంటుందని వెల్లడించింది.

సమీక్షా సమావేశం

నేడు నల్లగొండ మార్కెట్ కమిటీ పాలకవర్గం ప్రమాణ స్వీకారం

మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి హాజరు.. రూ.30.50 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన



నల్లగొండ, నవంబర్ 4 (అన్వేషనేత్రం ప్రతినిధి)

:రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి గురువారం నల్లగొండ జిల్లా కేంద్రంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. ఉదయం 10 గంటలకు ఇందిరాభవన్‌లోని క్యాంపు కార్యాలయానికి చేరుకోనున్నారు. 10.45 గంటలకు నూతనంగా నియమితులైన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బైరెడ్డి హేమలత వెంకట్‌రెడ్డి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరుకానున్నారు. అనంతరం 11 గంటలకు రూ.17.50 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న సమీకృత మండల స్థాయి కార్యాలయాల సముదాయానికి శంకుస్థాపన చేస్తారు. 11.15 గంటలకు మామిళ్లగూడ మీదుగా కతాల్‌గూడ నుంచి రాజీవ్ స్వగృహ వరకు రహదారి అభివృద్ధి పనులకు రూ.13 కోట్ల అంచనా వ్యయంతో శంకుస్థాపన చేయనున్నారు. మొత్తం రూ.30.50 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టనున్నారు. అనంతరం మధ్యాహ్నం 3 గంటలకు మంత్రివర్గ సమావేశంలో పాల్గొనేందుకు హైదరాబాద్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయానికి చేరుకోనున్నారు.

రాష్ట్రీయ ఏక్తా దివస్ వేడుకల్లో నల్గొండ జిల్లా బృందం ప్రతిభ..

15 మందికి కలెక్టర్, ఎస్పీ ప్రశంసా పత్రాలు అందజేశారు





నల్గొండ, నవంబరు 4(అన్వేషనేత్రం ప్రతినిధి):

గుజరాత్‌లో సర్దార్ వల్లభభాయ్ పటేల్ 151వ జయంతిని పురస్కరించుకుని నిర్వహించిన రాష్ట్రీయ ఏక్తా దివస్ వేడుకల్లో పాల్గొన్న నల్గొండ జిల్లా బృందాన్ని జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్, ఎస్పీ శరత్ చంద్ర పవార్ అభినందించారు. వేడుకల్లో విజయవంతంగా పాల్గొన్న 15 మంది సభ్యులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. జిల్లా నుంచి కలెక్టర్ చంద్రశేఖర్, ఎస్పీ శరత్ చంద్ర పవార్, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, వివిధ నియోజకవర్గాల శాసనసభ్యుల సూచనల మేరకు వివిధ రంగాలకు చెందిన 15 మందిని ఎంపిక చేశారు. నోడల్ అధికారి మహమ్మద్ అక్బర్ అలీ నేతృత్వంలో ఈ బృందం గుజరాత్‌లో జరిగిన రాష్ట్రీయ ఏక్తా దివస్ పరేడ్‌లో పాల్గొంది. దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన సాంస్కృతిక శకటాలను తిలకించింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రసంగాన్ని ప్రత్యక్షంగా వీక్షించడంతో పాటు, ఐక్యతా ప్రతిమను సందర్శించింది. తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రత్యేక నిఘా విభాగం బృందం కార్యక్రమ నిర్వహణలో కీలక సహకారం అందించింది. జిల్లా నుంచి బస్సుల ఏర్పాటు, సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నుంచి ప్రయాణ ఏర్పాట్లు, అల్పాహారం, భోజనం, తాగునీరు వంటి సౌకర్యాలు కల్పించింది. రెండు రాష్ట్రాల నుంచి వచ్చిన ప్రత్యేక ఆహ్వానితుల కోసం వైద్య బృందాలను కూడా ఏర్పాటు చేసింది. వేడుకల్లో పాల్గొన్న బృంద సభ్యులు తమకు అప్పగించిన బాధ్యతలను సమర్థంగా నిర్వహించడంతో జిల్లా కలెక్టర్, ఎస్పీ ప్రశంసా పత్రాలు అందించి అభినందించారు. బృందంలో నోడల్ అధికారి మహమ్మద్ అక్బర్ అలీ, నల్గొండ నాగార్జున ప్రభుత్వ డిగ్రీ కళాశాల సహాయ ఆచార్యుడు కోటయ్య, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు ఆవుల మాధవి, చినకపర్తి సర్పంచ్ ఆవుల సుందర్, జాఫ్తివీరప్పగూడెం సర్పంచ్ వెంకటయ్య, ఇసుకబావిగూడెం సర్పంచ్ కల్లూరి అనిత, కొప్పోల్ సర్పంచ్ జ్ఞానలత, వెంకటరెడ్డి, జెడ్ఎస్ పెట్రోల్ బంక్ నిర్వాహకురాలు సంధ్యారాణి, కాగిత ఉత్పత్తుల సంస్థ నిర్వాహకురాలు మెండే పార్వతమ్మ, మైనంపల్లి సర్పంచ్ కొర్ర రాంసింగ్ నాయక్, మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయం విజ్ఞాన కళాశాల విద్యార్థి కె. తరుణ్, నల్గొండ ప్రభుత్వ వైద్య కళాశాల విద్యార్థి ఎం. సాయి పవన్, కేపీఎం జూనియర్ కళాశాల విద్యార్థి ఎస్. హర్షిత్, టీజీఎం గుర్రంపాడు విద్యార్థి ఆర్. చైతన్య ఉన్నారు.

మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం అందించిన పెద్దాపూర్ మాజీ సర్పంచ్ సావురే కమల రాజేశ్వర్ రావు

?(ఆత్మకూరు - అన్వేషనేత్రం దినపత్రిక, నవంబర్ 04, 2026)

ఆత్మకూరు మండలం ?పెద్దాపూర్ గ్రామంలో ఇటీవలే అనారోగ్యంతో మరణించిన పలు కుటుంబాలను పెద్దాపూర్ మాజీ సర్పంచ్ సావురే కమల రాజేశ్వర్ రావు పరామర్శించారు. బుధవారం బాధిత కుటుంబాల స్వగృహాలకు వెళ్లిన ఆయన, మృతుల చిత్రపటాలకు నివాళులర్పించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనంతరం ఆయా కుటుంబాలకు కొండంత అండగా నిలుస్తూ ఆర్థిక సహాయం అందజేశారు. కష్టకాలంలో బాధిత కుటుంబాలకు ఎల్లప్పుడూ తోడుగా ఉంటామని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. ?ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.











నకిరేకల్:

ఎల్ నినో ప్రభావంతో రాబోయే రోజుల్లో తలెత్తే పరిస్థితులను ఎదుర్కొనేందుకు చేపట్టాల్సిన ముందస్తు చర్యలపై నకిరేకల్ పట్టణం, శ్రీనివాస ఫంక్షన్ హాల్ నందు నియోజకవర్గ స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. నల్గొండ జిల్లా కలెక్టర్ శ్రీ బి. చంద్రశేఖర్ గారి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారుఈ కార్యక్రమంలో శాసనమండలి చైర్మన్ శ్రీ గుత్తా సుఖేందర్ రెడ్డి గారు, భువనగిరి ఎంపీ శ్రీ చామల కిరణ్ కుమార్ రెడ్డి గారు పాల్గొన్నారుఈ సందర్భంగా ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి గారు మాట్లాడుతూ ఎల్ నినో ప్రభావం వల్ల ప్రజలకు, ముఖ్యంగా రైతాంగానికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి ఎద్దడి రాకుండా ప్రణాళికలు సిద్ధం చేయాలని, వ్యవసాయ రంగానికి అవసరమైన సహాయక చర్యలు అందించేందుకు సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు.ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం గారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎల్ నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటోందని, జిల్లా స్థాయిలో ప్రత్యేక హెల్ప్‌లైన్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ప్రజలు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, నీటిని వృథా చేయకుండా పొదుపుగా వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఎల్ నినోకు రాష్ట్ర ముఖ్యమంత్రి కారణమన్నట్లుగా ప్రతిపక్షాలు మాట్లాడటం సరికాదని విమర్శించారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయలేకపోయారని అన్నారు. కృష్ణా జలాల ద్వారా తాగునీటి అవసరాల కోసం కట్టంగూర్, నకిరేకల్, కేతేపల్లి మండలాల్లో చెరువులను నింపేందుకు ప్రయత్నాలు చేస్తున్నామని వెల్లడించారు. కరోనా సంక్షోభానికి బీఆర్ఎస్ ప్రభుత్వం కారణం కానట్లే, ప్రస్తుత కరువు పరిస్థితులకు కాంగ్రెస్ ప్రభుత్వం కారణం కాదని వ్యాఖ్యానించారు.గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామీణ పేదలకు ఉపాధి కల్పించే ప్రణాళికను అమలు చేస్తున్నామని తెలిపారు. జీ రామ్ జీ పథకాన్ని సర్పంచులు సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. ఎల్ నినో ప్రభావం వల్ల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి గారు మాట్లాడుతూ..సంక్లిష్ట పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కోవడమే సమస్యలకు పరిష్కారమని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉన్నప్పుడు రాష్ట్రం మొత్తం 27 లక్షల బోరు పంపులు ఉండగా, ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో వాటి సంఖ్య 37 లక్షలకు పెరిగిందని తెలిపారు. దీంతో విద్యుత్ వినియోగం కూడా గణనీయంగా పెరిగిందన్నారు. ఎండల తీవ్రత పెరిగే కొద్దీ విద్యుత్ అవసరం మరింత పెరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు.రైతులు అందుబాటులో ఉన్న నీటి వనరులను దృష్టిలో పెట్టుకుని పంటలు సాగు చేయాలని సూచించారు. ఉన్న నీటితో ఏ పంట సాగు చేస్తే ప్రయోజనకరంగా ఉంటుందో ఆలోచించి పంటలను ఎంపిక చేసుకోవాలని, నీటిని పొదుపుగా వినియోగించాలని విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో నల్గొండ జిల్లా అదనపు కలెక్టర్లు శ్రీ ఎన్. ప్రేమ్ కరణ్ రెడ్డి గారు, శ్రీ శ్రీనివాస్ గారు, అసిస్టెంట్ కలెక్టర్ శ్రీ శ్రీకాంత్ గారు, డీఆర్‌డీఓ శ్రీ వై. శేఖర్ రెడ్డి గారు, వివిధ శాఖల అధికారులు, నియోజకవర్గ స్థాయి ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి టెన్నికాయిట్ పోటీలకు ఎంపికైన ఓరుగల్లు క్రీడాకారులకు ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అభినందనలు

?(హనుమకొండ - అన్వేషనేత్రం దినపత్రిక, నవంబర్ 04, 2026)

?జమ్మూ కాశ్మీర్‌లో నిర్వహించనున్న జాతీయ స్థాయి టెన్నికాయిట్ పోటీలకు ఎంపికైన ఉమ్మడి వరంగల్ జిల్లా క్రీడాకారులను వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అభినందించారు. హైదరాబాద్‌లోని అంబర్‌పేట క్రీడా మైదానంలో నవంబర్ 1న నిర్వహించిన రాష్ట్రస్థాయి అండర్-



18 బాలబాలికల టెన్నికాయిట్ పోటీల్లో ఓరుగల్లు క్రీడాకారులు విజయకేతనం ఎగురవేశారు. ఈ పోటీల్లో వరంగల్‌కు చెందిన బాలురు మొదటి స్థానం నుంచి ఎనిమిదో స్థానం వరకు, బాలికలు ఐదో స్థానం నుంచి ఎనిమిదో స్థానం వరకు విశేష ప్రతిభ కనబరిచి విజయం సాధించారు.

?రాష్ట్రస్థాయిలో సత్తా చాటి నవంబర్ 17 నుంచి 20వ తేదీ వరకు జమ్మూ కాశ్మీర్‌లో జరగనున్న జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులు బుధవారం హనుమకొండలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నాయిని రాజేందర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా క్రీడాకారులకు పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే మాట్లాడారు. గ్రామీణ, పట్టణ ప్రాంత క్రీడాకారులు రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయికి ఎంపిక కావడం ఉమ్మడి వరంగల్ జిల్లాకు గర్వకారణమని పేర్కొన్నారు. జమ్మూ కాశ్మీర్‌లో జరిగే పోటీల్లో కూడా అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జిల్లాతో పాటు రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. క్రీడల్లో రాణించే యువతకు తమ ప్రభుత్వం, వ్యక్తిగతంగా తాము ఎల్లప్పుడూ పూర్తి ప్రోత్సాహం అందిస్తామని స్పష్టం చేశారు.

?జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొననున్న బాలుర విభాగంలో యశ్వంత్, వంశీకృష్ణ, సమంత, పునీత్, ఆకాష్, శ్రవణ్, సాంబశివ, సుచిత్ అలాగే బాలికల విభాగంలో జి. నవ్య, బి. జ్యోతి, టి. అక్షయ, పి. ప్రవీణ ఎంపికయ్యారు.

?ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ శ్రీమాన్, రాజాలి, కాంగ్రెస్ నాయకుడు నాయిని లక్ష్మారెడ్డి, రాష్ట్ర కోశాధికారి అలువాల రాజకుమార్, వరంగల్ జిల్లా టెన్నికాయిట్ సంఘం ప్రధాన కార్యదర్శి గోకరపు శ్యాంకుమార్, ఉమ్మడి వరంగల్ జిల్లా కోశాధికారి జహూర్, పీడీ ప్రభావతి, పీఈటీ వెన్నెల తదితరులు పాల్గొని క్రీడాకారులను అభినందించారు.

చిన్నారి మిహిరా శ్రీని ఆశీర్వదించిన కేంద్ర ఖాదీ, చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం

?(హన్మకొండ - అన్వేషనేత్రం దినపత్రిక, నవంబర్ 04, 2026)

?హన్మకొండ హంటర్ రోడ్డులోని డి కన్వెన్షన్ హాల్‌లో వరంగల్ శివనగర్‌కు చెందిన సింగిరెడ్డి యుగేందర్ - రజిత దంపతుల కుమార్తె మిహిరా శ్రీ నూతన వస్త్ర ఫల పుష్పాలంకరణ వేడుక



ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు కేంద్ర ఖాదీ, చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం ముఖ్య అతిథిగా హాజరై చిన్నారి మిహిరా శ్రీని ఆశీర్వదించారు.

?ఈ కార్యక్రమంలో కొత్తపెల్లి శ్రీనివాస్, తుళ్ళ కుమారస్వామి, సిలువేరు కుమారస్వామి, కరిమిల్ల సంపత్ రావు, సంపత్ యాదవ్, వెంకటేశ్వర్ రావు, రవీందర్ రెడ్డి, రాజు, శ్యామ్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

భూముల రీసర్వేతో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం: హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్

?(ఆత్మకూరు - అన్వేషనేత్రం దినపత్రిక, నవంబర్ 04, 2026)

?భూముల రీసర్వేతో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ అన్నారు. బుధవారం ఆత్మకూరు మండలం బ్రాహ్మణపల్లి రెవెన్యూ పరిధిలోని కామారం గ్రామంలో శరవేగంగా జరుగుతున్న భూముల రీసర్వే తీరును జిల్లా కలెక్టర్ నేరుగా క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇంకా ఎన్ని ఎకరాల్లో సర్వే పూర్తి చేయాల్సి ఉందనే వివరాలను భూములు, కొలతల శాఖ ఏడీ నూర్ సింగ్, స్థానిక సర్వేయర్లను అడిగి తెలుసుకున్నారు. అలాగే క్షేత్రస్థాయిలో ఎన్ని రోవర్ పరికరాలతో సర్వే నిర్వహిస్తున్నారనే అంశంపై ఆరా తీశారు. సర్వే జరుగుతున్న తీరుపై అక్కడ ఉన్న స్థానిక రైతులతో కలెక్టర్ స్వయంగా మాట్లాడి అభిప్రాయాలను సేకరించారు. ?అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. భూముల రీసర్వే ప్రక్రియను అత్యంత పకడ్బందీగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ భూముల సరిహద్దులు, విస్తీర్ణం, యాజమాన్య వివరాలను కచ్చితంగా నమోదు చేసేలా ప్రక్రియ కొనసాగుతుందన్నారు. పారదర్శకంగా చేపడుతున్న ఈ రీసర్వేతో రైతుల భూ హక్కులకు సంపూర్ణ భరోసా లభిస్తుందని స్పష్టం చేశారు. రీసర్వే ప్రక్రియ వేగవంతంగా పూర్తయ్యేలా అధికారులు, సర్వేయర్లు సమన్వయంతో పనిచేయాలని, సర్వే సమయంలో తగిన జాగ్రత్తలు వహించాలని సూచించారు. రైతులు సైతం తమ భూముల సరిహద్దులను సరిగ్గా చూపించి సర్వేకు పూర్తి స్థాయిలో సహకరించాలని కోరారు. ?ఈ కార్యక్రమంలో ఆత్మకూరు తహసీల్దార్ జగన్మోహన్ రెడ్డి, ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి, కామారం సర్పంచ్ తోట లక్ష్మి, ఇతర రెవెన్యూ అధికారులు, సర్వేయర్లు, స్థానిక రైతులు తదితరులు పాల్గొన్నారు.



భగత్‌కు నాలుగో వార్డు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల గట్టి కౌంటర్..
బహిరంగంగా నిలదీసిన లబ్ధిదారులు!



నాగార్జునసాగర్ నియోజకవర్గం హాలియా

హాలియా మున్సిపాలిటీలోని నాలుగో వార్డు అభివృద్ధిపై కాంగ్రెస్ పార్టీ వివక్ష చూపుతోందంటూ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ నిన్న నిర్వహించిన ధర్నాపై ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు తీవ్రంగా స్పందించారు.భగత్ ఆరోపణలను ఖండిస్తూ నాలుగో వార్డు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ఆయనను నిలదీస్తూ, తమ ఆవేదనను, వాస్తవాలను బహిరంగంగా వెల్లడించారు. భగత్‌ను తీవ్రంగా విమర్శిస్తూ మాట్లాడిన లబ్ధిదారుల వీడియోలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి.ముఖ్యంగా హాలియా మున్సిపాలిటీలోని అన్ని వార్డులతో పోలిస్తే నాలుగో వార్డులోనే అత్యధికంగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యాయి. అంతేకాదు, బీఆర్ఎస్ పార్టీకి చెందిన నాలుగో వార్డు కౌన్సిలర్ సోదరికి సైతం ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి గారి సహకారంతో ఇందిరమ్మ ఇల్లు మంజూరైంది.ఇదే సందర్భంగా తెలంగాణ సత్యం భార్య మాట్లాడుతూ.. ఎన్నో సంవత్సరాలుగా టీఆర్ఎస్ పార్టీ కోసం కష్టపడి పనిచేసినా తమ కుటుంబాన్ని ఆ పార్టీ పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కానీ నేడు పార్టీలకు అతీతంగా ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి గారు తమ కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయించారని తెలిపారు. పార్టీలు వేరైనా పేదల సంక్షేమమే ముఖ్యం అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందించడమే ప్రజాపాలన లక్ష్యంనాలుగో వార్డులో అత్యధికంగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కావడం, బీఆర్ఎస్ నాయకుల కుటుంబాలకు సైతం ఇళ్లు అందడం చూస్తుంటే వివక్ష ఆరోపణలపై ప్రజలు ఆలోచించాల్సిన అవసరం ఉంది. ఆరోపణలకు లబ్ధిదారుల మాటలే సమాధానంగా నిలిచాయి.

అట్రాసిటీ కేసు నమోదు చేసి అరెస్టు చేయాలి

కోనేటి నాగలక్ష్మి వారి కుటుంబం పైన దాడి చేసిన వారిపై గాజ గా అట్రాసిటీ కేసు నమోదు చేసి అరెస్టు చేయాలి అని నల్గొండ. ణంజూ శివరాం రెడ్డి గారిని కలిసిన కోనేటి నరసింహ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లగొండ జిల్లా నకరికల్లు నియోజకవర్గం కేతపల్లి మండలం గుడివాడ





గ్రామంలో కోనేటి నాగలక్ష్మి భర్త వెంకన్న కోనేటి నిర్మల భర్త నరసింహ గుడివాడ గ్రామంలో ఆలయొక్క కుల వృత్తి అయిన పందల పెంపకంపై జీవనం కొనసాగిస్తున్నారు గుడివాడ గ్రామంలో గత 15 సంవత్సరాల నుండి చెరువు చివరలో గుడిసె వేసుకొని పందులను సాదుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు అక్కడ ఉన్న అగ్రవర్ణాలు పాలకులు అదే గ్రామానికి చెందిన సతీష్ జానయ నాగరాజు అనే వ్యక్తులు దురుద్దేశంతోటే కావాలని గుడిసె తీయాలని రాజకీయ ఒత్తిళ్ల తోటి పందుల షెడ్డు కూలగొట్టడం జరిగింది వారిపైన గ్రామస్తులు దాడి చేయడం జరిగింది అదే రోజు నాడు ఆదివారం నాడు కేతపల్లి మండలం ఎస్సై గారికి వారి పైన ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ఎస్ఐ గారికి వినతిపత్రం ఇచ్చిన పట్టించుకున్న దాఖలాలు ఉన్నాయి ఈరోజు లితెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం నల్గొండ జిల్లా కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శి రుద్రాక్షి ఏడుకొండలు ఆధ్వర్యంలో కోనేటి నరసింహ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సమీక్షలో నల్గొండ డి.ఎస్.పి గారిని కలవడం జరిగింది డిఎస్పి గారు సానుకూలంగా స్పందించి తక్షణమే వారి పైన చర్య తీసుకుంటామని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు కోనేటి నరసింహ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వెలుగు శంకర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శి రుద్రాక్ష వేడుకొండలు కోనేటి నరసింహ కోనేటి వెంకన్న కోనేటి నాగలక్ష్మి కోనేటి నిర్మల తదితరులు పాల్గొన్నారు
కోనేటి నరసింహ రాష్ట్ర ఎరుకల సంఘము వర్కింగ్ ప్రెసిడెంట్


మణుగూరు డిపో కండక్టర్ ప్రవళిక మృతి పట్ల మంత్రి కోమటిరెడ్డి దిగ్భ్రాంతి

మణుగూరు డిపో కండక్టర్ గుండ్ల ప్రవళిక గారి మృతి పట్ల రాష్ట్ర రోడ్లు,భవనాలు, సినిమటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ విషాద సమయంలో బాధిత కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం మిట్ట గూడెం వద్ద గత నెల 25న చిల్లర విషయంలో జరిగిన గొడవలో మణుగూరు డిపో ఆర్టీసీ కండక్టర్ ప్రవళిక తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందింది.



కనగల్ కెవిఆర్ సోషల్ మీడియా న్యూస్:- ఉపాధి హామీ పనులను తనిఖీ చేసిన సర్పంచ్





గడ్డంవారి యడవల్లి గ్రామంలో క్షేత్రస్థాయిలో పనుల పరిశీలన

కనగల్ మండల గడ్డంవారి యడవల్లి గ్రామంలో కొనసాగుతున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను గ్రామ సర్పంచ్ పర్సనబోయిన వెంకటేశం క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పనులు జరుగుతున్న తీరును పరిశీలించి, కూలీలకు అందుతున్న ఉపాధి వివరాలను అడిగి తెలుసుకున్నారు. పనులు నాణ్యతతో, పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. గ్రామ అభివృద్ధికి ఉపాధి హామీ పథకం ఎంతగానో ఉపయోగపడుతుందని, కూలీలకు పనులు కల్పించడంలో అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ దొంతరపోయిన వెంకటేష్, పర్సనబోయిన రాంబాబు, కానుగు సతీష్, బండమీది, లక్ష్మయ్య పాల్గొన్నారు.







నకిరేకల్:

వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్, ఆధ్వర్యంలో నకిరేకల్ లోని సువర్ణ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో 104 మంది మహిళలకు సామూహిక సీమంతాల వేడుక ఘనంగా జరిగింది.ఈ వేడుకకు ప్రత్యేక అతిథిగా ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు హాజరయ్యారు.గర్భిణీ స్త్రీలకు పసుపు, కుంకుమ, చీర, పండ్లు అందజేసి ఆశీర్వదించారు. మహిళల సంక్షేమం కోసం వాసవి క్లబ్ చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని ఎమ్మెల్యే గారు అభినందించారు ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ సిద్దా వెంకట సూర్య ప్రకాశ రావు గారు, గజ్జల రామకృష్ణ గారు, గవర్నర్ వీరెల్లి సతీష్ కుమార్ గారు, క్లబ్ సభ్యులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



నకిరేకల్:

ఎల్ నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు నకిరేకల్ లో నియోజకవర్గ స్థాయి సమీక్షా సమావేశం జరిగింది. కలెక్టర్ శ్రీ బి. చంద్రశేఖర్ గారి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు, మండలి చైర్మన్ శ్రీ గుత్తా సుఖేందర్ రెడ్డి గారు, ఎంపీ శ్రీ చామల కిరణ్ కుమార్ రెడ్డి గారు హాజరయ్యారు.ఈ సందర్భంగా తాగునీరు, విద్యుత్, వ్యవసాయం, ఉపాధి హామీపై చర్చించారు. జిల్లా స్థాయిలో హెల్ప్‌లైన్ ఏర్పాటు చేస్తున్నామని, కృష్ణా జలాలతో కట్టంగూర్, నకిరేకల్, కేతేపల్లి మండలాల్లో చెరువులు నింపుతామని ఎమ్మెల్యే తెలిపారు. నీటిని పొదుపుగా వాడాలని, బోరు బావుల వద్ద లభిస్తున్న నీటికి తగిన పంటలు వేయాలని నేతలు సూచించారు.



ఇటివల కంటి ఆపరేషన్ చేయించుకున్న కిసాన్ కాంగ్రేస్ నియేజకవర్గ అద్యక్షులు మాతంగి బసవయ్యని వారి నివాసంలొ ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్న కాంగ్రేస్ పార్టీ సీనీయర్ నాయకులు పిసీసీ డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి గారు కాంగ్రేస్ పార్టీ సీనీయర్ నాయకులు గ్రందధాలయ జిల్లా చైర్మెన్ వంగవీటి రామారావు గారు మున్సిపాలిటి ఫ్లోర్ లీడర్ కందుల కోటేశ్వరరావు గారు కాంగ్రేస్ పార్టీ టౌన్ వర్కింగ్ ప్రస్డెంట్ మొడె సదిబాబుగారు కాంగ్రెస్ పార్టీ నాయకులు 3 వార్డు కౌన్సిలర్ వంగూరి గోపి గారు పాల్గొన్నారు

భారతీయ జనతా పార్టీ -- ఎస్సీ మోర్చా, నల్లగొండ జిల్లా


హాలియా మండల కేంద్రంలో మీజ ఓటర్ నమోదు కార్యక్రమం

భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు శ్రీ నాగం వర్షిత్ రెడ్డి సూచన మేరకు,ఎస్సీ మోర్చా నల్లగొండ జిల్లా అధ్యక్షులు శ్రీ బాకీ నరసింహ గారి ఆధ్వర్యంలో హాలియా మండల కేంద్రంలో ఓటర్ నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగింది.



ఓటు హక్కు మనందరి బాధ్యత అని ప్రతి ఒక్కరూ తన ఓటు నమోదు చేసుకోవాలని తెలిపి అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా ూ×= పై కాంగ్రెస్ పార్టీ అవగాహన లేకుండా మాట్లాడు తున్నారు అని వారు చేసే అసత్య ప్రచారాలు నమ్మవద్దని తెలిపారు.
ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యదర్శి ఏరుకొండ నరసింహ, జిల్లా కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి నరసింహ రెడ్డి, ఎస్సీ మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శులు చినేని జాని, చిత్రం ఉదయ్, ఎస్సీ మోర్చ జిల్లా ఉపాధ్యక్షులు మేదరి సైదులు, జిల్లా నాయకులు చింతపల్లి వెంకన్న, బొమ్మిడి శ్రీకాంత్, ఎర్ర యాదగిరి, నల్లగొండ లింగయ్య తదితరులు పాల్గొన్నారు.







మహబూబ్‌నగర్ -- రంగారెడ్డి -- హైదరాబాద్ మరియు వరంగల్ -- ఖమ్మం -- నల్గొండ పట్టభద్రుల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాలకు సంబంధించిన ఓటర్ల నమోదుకు చివరి తేదీ నవంబరు 6, 2026.



అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పట్టభద్రులకు విజ్ఞప్తి.
అర్హత తేదీ:
నవంబరు 1, 2026 నాటికి డిగ్రీ పూర్తిచేసి మూడేళ్లు పూర్తయిన పట్టభద్రులు ఓటరుగా నమోదు చేసుకునేందుకు అవకాశం ఉంది.
దరఖాస్తు విధానం:
తెలంగాణ ఎన్నికల సంఘం
ఆఫ్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకునే వారికి డీఈవోలు, ఈఆర్వోలు మరియు ఏఈఆర్వోల కార్యాలయాల్లో ఫారం-18 పత్రాలను అందుబాటులో ఉంటాయి
మీ
శ్రీమతి చింతల నిర్మల గోవర్ధన్ రెడ్డి
తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ మహిళ వైస్ ప్రెసిడెంట్





నకిరేకల్ నియోజకవర్గం చిట్యాల మండలం

ఈరోజు చిట్యాల మండలం ఊరుమడ్ల గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు బొంగు శంకరయ్య గౌడ్ సోదరుడైన బొంగు నరసింహ గౌడ్ ఇటీవల మృతి చెందడంతో వారి దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన తెలంగాణ రాష్ట్ర డైరీ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి గారు దైద రవీందర్ గారు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియు కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గార్లపాటి రవీందర్ రెడ్డి, సర్పంచ్ సాగర్ల బోవనేశ్వర్ బిక్షం యాదవ్, ఉపసర్పంచ్ ఉయ్యాల నరేష్, వార్డ్ నెంబర్ హరి ప్రసాద్, మాజీ ఎంపిటిసి పోలగాని స్వామి, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గుత్తా దేవేందర్ రెడ్డి ,గ్రామ శాఖ అధ్యక్షుడు చెరుకు సైదులు, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంక రెడ్డి, చీమల వీరేశం, సత్తిరెడ్డి, జనార్ధన్, యాదగిరి,



నవంబర్ 15 నుండి 18 వరకు నల్లగొండలో జరగనున్న ఆల్ ఇండియా కిసాన్ సభ 36వ జాతీయ మహాసభలు జయప్రదం చేయాలని కోరుతూ ఈరోజు నాగారం మండలం వర్ధమానుకోట గ్రామంలో కరపత్రలు ఆవిష్కరించి ఇంటింటి ప్రచారం నిర్వహించిన సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట గోపి సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పులుసు సత్యం సిపిఎం మండల కార్యదర్శి దేవరకొండ యాదగిరి మండల కమిటీ సభ్యులు గుడెపూరి వెంకటేశ్వర్లు సిఐటియు గ్రామ నాయకులు గోపాలరావు, మల్లేశు, సోమయ్య, రాజశేఖర్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.



దేశాన్ని బోర్డర్ నుండి కాపాడేది ఇండియన్ ఆర్మీ మాత్రమే దేశంలో మత. వర్ణ విభజన చేసే కాషాయం టెర్రర్స్ట్ మాఫియా ముఠా =కూ మాత్రమే జె డి లక్ష్మి నారాయణ ఐపీస్ లాంటి వాళ్లకు బుద్ధి. జ్ఞానం ఉన్నదా ఏం ఐపీస్ చదివారు సిగ్గు ఉండాలి.ఒక బ్రాహ్మణ వైదిక మత ఉగ్రవాద సంస్థ =కూ దేసాన్ని కాపాడుతుందా ఏం మాట్లాడుతున్నావు.. కనీసం సామాజిక అవగాహన లేకుండ వాగుతున్నావు స్వేచ్ఛమానత్వం సౌభ్రాతృత్వం ప్రకటించిన బాబాసాహెబ్ డాక్టర్ అంబేద్కర్ గారు రూపొందించిన భారత సమత రాజ్యాంగం ను తొలిగించి దాని స్థానం లో మను బ్రాహ్మణ వైదిక మత అసమానతలు. అమానవీయ సనాతన కాషాయం రాజ్యాంగం ను తీసికొస్తామని ప్రకటించిన =కూ ను కీర్తిస్తావా సిగ్గు. సిగ్గు. సిగ్గు బీజేపీ. మోడీషా =కూ పొలిటికల్ మాఫియా కు ఏజెంట్ గా మారిపోయి ఇంత నీచమైన విధంగా గా =కూ కు మద్దత్తు గా మాట్లాడతారా ఇప్పుడు జె డి. లక్ష్మీనారాయణ మాటలు తో ఆయన నిజ స్వరూపా బయట పడింది.ఇలాంటి =కూ ఏజెంట్ కుహనా మేధావుల పట్ల దళిత బహుజన సమాజం అప్రమత్తం గా ఉండాలని పిలుపు జై భీమ్ లతో

వడ్లమూరి కృష్ణ స్వరూప్ దళిత బహుజన పార్టీ
ణధీ జాతీయ అధ్యక్షులు సుప్రీం కోర్ట్ అడ్వాకేట్





మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కీ॥శే॥ శ్రీ దుబ్బరూప గారి ప్రథమ సంవత్సర జ్ఞాపకార్థ లో కుటుంబసభ్యులు తో పాల్గొని ఘన నివాళులు అర్పించారు మాజీ కౌన్సిలర్ మహ్మద్ ఇంతియాజ్ అలీ తో పాటు దళిత నాయకులు పాల్గొన్నారు

వైద్య సేవే లక్ష్యం ప్రజా సేవే పరమావధి

మానవత్వానికి మారుపేరు వైద్య సేవకు ప్రతిరూపం మహిళల ఆరోగ్య సంరక్షణలో అంకితభావంతో సేవలందిస్తున్న గొప్ప మనసున్న వైద్యురాలు డా. కవ్వంపల్లి అనురాధమ్మమానకొండూర్ నియోజకవర్గ ప్రజా నాయకులు,గౌరవ శాసనసభ్యులు డా. కవ్వంపల్లి సత్యనారాయణ గారికి తోడు నీడగా నిలుస్తూ, ప్రజా సేవా ప్రస్థానంలో తన వంతు బాధ్యతను నిర్వర్తిస్తూనే, మరోవైపు గైనకాలజిస్ట్‌గా మహిళలకు, గర్భిణీ స్త్రీలకు నాణ్యమైన వైద్య సేవలను అందిస్తూ ఎంతోమంది కుటుంబాల్లో ఆనందాన్ని నింపుతున్నా సేవ మూర్తి
ఒకవైపు ప్రజా నాయకుడికి అండగా నిలిచే సేవా హృదయం
మరోవైపు తల్లీబిడ్డల ఆరోగ్యాన్ని కాపాడే వైద్య వృత్తి ఈ రెండింటినీ సమన్వయం చేసుకుంటూ ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందించడం నిజంగా అమ్మ సేవ గుణాకికి పాదాభివందనంప్రతి సురక్షిత ప్రసవం ఒక ఆనందం
ప్రతి తల్లి చిరునవ్వు ఒక ఆశీర్వాదం ప్రతి కుటుంబానికి ఆరోగ్య భరోసా కల్పించడం అనురాధమ్మ సేవా సంకల్పండా. అనురాధమ్మ గారు వైద్య సేవలో ఆదర్శం, ప్రజా సేవలో స్ఫూర్తి, మానవత్వంలో మమకారానికి నిలువెత్తు నిదర్శనం అమ్మ మీ సేవా ప్రస్థానం మరింత విస్తరించాలని, మరెందరో తల్లులకు, బిడ్డలకు ఆరోగ్యకరమైన జీవితాలను అందించాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నా అమ్మ



ఉప్పల్ ఎమ్మెల్యేను నిలదీసిన హెచ్.ఆర్. మోహన్



రేవంత్ రెడ్డి గారి ప్రజా పాలనలోపరమేశ్వర్ రెడ్డి గారి కృషితో ఉప్పల్ నియోజకవర్గానికి వచ్చిన కోట్లాది రూపాయల అభివృద్ధి నిధులను తమ ఘనతగా చెప్పుకోవడం మానుకోవాలని టిఆర్ఎస్ ఎమ్మెల్యేను ప్రశ్నించిన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ అధికార ప్రతినిధి హెచ్.ఆర్. మోహన

హృదయపూర్వక అభినందనలు

ఎందరో అభిమానుల హృదయాల్లో గొప్ప స్థానం సంపాదించి, జాతి బిడ్డల అభివృద్ధికి విశేషమైన తోడ్పాటును అందించిన ఘన చరిత్ర కలిగిన వ్యక్తి
ఉన్నతమైన వ్యక్తిత్వం, స్వచ్ఛమైన చిరునవ్వుతో ప్రతి ఒక్కరినీ ఆత్మీయంగా హత్తుకునే గొప్ప మనసున్న నాయకుడు
రాజకీయ గురువు, నిరాడంబరతనే నిత్యం ధరించే సాత్వికుడు, గౌరవనీయులు శ్రీ శ్రీ ఆరెపల్లి రాజేందర్ గారికి హృదయపూర్వక అభినందనలు, శుభాకాంక్షలు
జాతి కోసం వారు చేసిన కృషిని, పడిన శ్రమను కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించి, జాతిపట్ల వారికున్న ప్రేమను మరింతగా పెంపొందించే విధంగా సముచితమైన బాధ్యతను అప్పగించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం.
టీమ్ హైదరాబాద్





మహిళలపై బీజేపీ కార్యకర్తల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం -- నిందితులను జైలుకు పంపించాలి: డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ

హైదరాబాద్, నవంబర్ 4:

రంగారెడ్డి జిల్లా, బాలాపూర్ మండలం, అల్మాస్‌గూడలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం సమీపంలో క్రైస్తవ మహిళలపై బీజేపీ కార్యకర్తలు దాడి చేయడం, వారిని చంపుతామని బెదిరిస్తూ భయభ్రాంతులకు గురిచేయడాన్ని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర గౌరవ అధ్యక్షులు డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ తీవ్రంగా ఖండించారు. ఈ ఘటనలో మహిళలపై దాడికి పాల్పడిన నిందితులను వెంటనే అరెస్టు చేసి, చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకొని జైలుకు పంపించాలని పోలీసు శాఖను కోరారు . మహిళలపై దాడులు చేయడం, వారి మత స్వేచ్ఛను అడ్డుకోవడం, బెదిరింపులకు పాల్పడటం భారత రాజ్యాంగానికి, ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో అన్ని కులాలు, అన్ని మతాలు, అన్ని వర్గాల ప్రజలను సమాన గౌరవంతో చూస్తూ, సంక్షేమం మరియు సామాజిక న్యాయం దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. ముఖ్యంగా దళితులు, బడుగు బలహీన వర్గాలు, పేద ప్రజల హక్కులు, సంక్షేమం మరియు రక్షణకు ముఖ్యమంత్రి ప్రాధాన్యత ఇస్తున్నారని పేర్కొన్నారు.అయితే కొంతమంది బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఇలాంటి ఘటనలకు పాల్పడుతూ రాష్ట్రంలో శాంతియుత వాతావరణాన్ని, ప్రజల మధ్య ఐక్యతను దెబ్బతీయాలని ప్రయత్నిస్తే కాంగ్రెస్ పార్టీ సహించబోదని డాక్టర్ రామకృష్ణ హెచ్చరించారు. ప్రజల రాజ్యాంగ హక్కులను కాలరాయాలని చూసేవారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.మహిళల గౌరవం, మత స్వేచ్ఛ, దళితుల హక్కులు, పేద ప్రజల రక్షణ విషయంలో ఎలాంటి రాజీ ఉండదు. తెలంగాణలో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేసే వారిని చట్టం ముందు నిలబెట్టాల్సిందే. రాజ్యాంగాన్ని గౌరవించాలి, ప్రతి పౌరుడి హక్కులను కాపాడాలి అని డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ స్పష్టం చేశారు.







ఈరోజు కాంగ్రెస్ పార్టీ రాజ డిపార్ట్మెంట్ మెహిధిపట్నం ప్రెసిడెంట్ సాయికుమార్ గారి రిసెప్షన్ లో నాంపల్లి నియోజకవర్గం ఇంచార్జ్ ఫెరోజ్ ఖాన్ అన్న గారితో మరియు గ్యార మురళి అన్న నర్సింహా అన్న గార్ల తో పాటు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది.
బైండ్ల శ్రీనివాస్
చైర్మన్
షెడ్యూల్డ్ క్యాస్ట్ డిపార్ట్మెంట్
ఖైరతాబాద్ డిస్ట్రిక్ట్ కాంగ్రెస్ కమిటీ
హైదరాబాద్ సెంట్రల్




మానవతావాది పేద ప్రజల పెన్నిధి బడుగు, బలహీన వర్గాల సన్నిధి ప్రజా సమస్యల పరిష్కార వారధి పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గారు మరియు సోమన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



పేదలకుఅండగా పెదగాని ఈరోజు ఇటీవల కాలంలో అనారోగ్యంతో మృతి చెందినటువంటి స్థానిక అంబేద్కర్ నగర్ వాస్తవ్యులు మంగళపల్లి మహేందర్ గారి కుటుంబానికి గత 30 సంవత్సరాలుగా కొనసాగుతున్నటువంటి నిరంతర ప్రక్రియలో భాగంగా వారి భార్య అయిన మంగళపల్లి రేన మరియు వారి కుమారుడు గణేష్ లకు ఆర్థిక సహాయం అందించినటువంటి పెద్దలు పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీ పెదగాని సోమన్న గారు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు స్వామి, సోమయ్య, అర్వపెల్లి, ప్రతాప్, వెంకటనరసయ్య, వెంకన్న , యాకయ్య మరియు దర్గయ్య తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

RNI.No. TELTEL/2010/32434
ఆక్షింపేత్రం
ఎడిటర్: గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

ఆట





ఐపీఎల్‌లో ట్రెండింగ్‌లో నోట్ సంబరాలు

మొన్న రఘు శర్మ, నిన్న ఉర్విల్ పటేల్. ఈ ఐపీఎల్?లో నోట్ సంబరాలు చేసుకొని ట్రెండింగ్?లో నిలిచిన క్రికెటర్లు వీళ్లు. తాజాగా లఖ్?నవూ సూపర్ జెయింట్స్ బౌలర్ ఆకాశ్ మహారాజ్ సింగ్ కూడా అదే ట్రెండ్ ఫాలో అవుతూ మైదానంలో అలాంటి సెలబ్రేషన్సే చేసుకొని వైరల్? అయ్యాడు. అయితే ఐపీఎల్?లో ఇలా చిటీ రాసుకొచ్చి కెమెరాకు చూపిస్తూ సెలబ్రేషన్స్ చేసుకోవడంపై సౌతాఫ్రికా మాజీ క్రికెటర్ డెల్ స్టెయిన్ స్పందించాడు. ఐపీఎల్?లో ఈ రకమైన సెలబ్రేషన్స్?కు కాలం చెల్లిందని అభిప్రాయపడ్డాడు.తాజాగా ఎకానా స్టేడియం వేదికగా చెన్నై సూపర్ కింగ్స్?తో జరిగిన మ్యాచ్?లో లఖ్?నవూ సూపర్ జెయింట్స్ యువ ఆటగాడు ఆకాశ్ మహారాజ్ సింగ్ అదరగొట్టాడు. మూడు వికెట్లు తీసి చెన్నై టాపార్డర్?ను కుప్పకూల్చాడు. అతడు వరుసగా గైక్వాడ్, శాంసన్, ఉర్విల్ పటేల్?ను పెవిలియన్?కు చేర్చాడు.





కోహ్లీ, ధోనీ సరసన సునీల్ నరైన్..

ధనాధన్ లీగ్‌లో భాగంగా ఈడెన్ గార్డెన్స్ వేదికగా గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్ నరైన్ కెరీర్‌లో ఒక మధుర జ్ఞాపకంగా మిగిలిపోనుంది. కోల్‌కతా నైట్ రైడర్స్ తరపున అతడికి ఇది 200వ ఐపీఎల్ మ్యాచ్. లీగ్ చరిత్రలో ఒకే జట్టు తరపున ఈ మైలురాయిని అందుకున్న నలుగురు అగ్రశ్రేణి ఆటగాళ్ల జాబితాలోకి నరైన్ చేరిపోయాడు. నిలకడకు, జట్టుపై ఉన్న విధేయతకు ప్రతీకగా నిలిచిన ఆటగాళ్లు మాత్రమే ఈ ఘనత సాధించారు.2008 తొలి సీజన్ నుంచి బెంగళూరు జట్టుతోనే ఉన్న విరాట్ కోహ్లీ ఈ జాబితాలో అగ్రస్థానంలో కొనసాగుతుండగా, ఆ తర్వాత ధోనీ, రోహిత్ శర్మ వంటి భారతీయ క్రికెట్ దిగ్గజాలు ఉన్నారు. ఇప్పుడు వీరి సరసన ఓ విదేశీ ఆటగాడిగా నరైన్ నిలవడం అతడి అంకితభావానికి నిదర్శనం. సునీల్ నరైన్ కేవలం మ్యాచ్‌లు ఆడటమే కాదు, కోల్‌కతా జట్టుకు ఎన్నో అద్భుత విజయాలను అందించాడు. ఐపీఎల్ కెరీర్ మొత్తంలో అతడు ఇప్పటివరకు 203 వికెట్లు పడగొట్టాడు. ఇందులో కేవలం 19 పరుగులిచ్చి 5 వికెట్లు తీయడం అతడి అత్యుత్తమ ప్రదర్శన. బ్యాటర్లను ఉక్కిరిబిక్కిరి చేస్తూ కేవలం 6.78 ఎకానమీతో బౌలింగ్ చేయడం నరైన్‌కే చెల్లింది. లోయర్ ఆర్డర్‌లో వచ్చి మెరుపు ఇన్నింగ్స్‌లు ఆడే పించ్ హిట్టర్‌గానూ జట్టుకు ఎన్నో సేవలు అందించాడు. ప్రస్తుత సీజన్‌లోనూ నరైన్ తనదైన శైలిలో రాణిస్తున్నాడు. ఆడిన పది మ్యాచ్‌ల్లో 11 వికెట్లు తీసినప్పటికీ, అతడి ఎకానమీ రేటు 6.64గా ఉండటం గమనార్హం. పరుగులు వరదలా పారుతున్న ఈ లీగ్‌లో ఇంత తక్కువ ఎకానమీతో బౌలింగ్ చేయడం విశేషం. ముఖ్యంగా సన్‌రైజర్స్ హైదరాబాద్, రాజస్థాన్ రాయల్స్ జట్లతో జరిగిన మ్యాచ్‌లలో రెండేసి వికెట్లు తీసి ప్రత్యర్థి బ్యాటర్ల జోరుకు అడ్డుకట్ట వేశాడు. వ్యక్తిగతంగా సునీల్ నరైన్ అద్భుత మైలురాయిని అందుకున్నప్పటికీ, కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టు పరిస్థితి మాత్రం ప్రస్తుతం అంత ఆశాజనకంగా లేదు. ప్లేఆఫ్స్ రేసులో ఆ జట్టు ఉనికి ఇప్పుడు చెదిరిపోయే స్థితికి చేరింది. బెంగళూరుతో జరిగిన కీలక మ్యాచ్‌లో ఓడిపోవడంతో కేకేఆర్ అవకాశాలు క్లిష్టంగా మారాయి. సమీకరణాల ప్రకారం కోల్‌కతా జట్టు టోర్నీలో నిలవాలంటే ఇకపై ఆడబోయే మిగిలిన మూడు మ్యాచ్‌ల్లోనూ భారీ తేడాతో విజయం సాధించాలి. అంతటితో ఆగకుండా, మిగిలిన జట్ల గెలుపోటములు, నెట్ రన్ రేట్ వంటి ఎన్నో లెక్కలు కోల్‌కతాకు అనుకూలంగా రావాల్సి ఉంటుంది. మిగతా జట్లు మెరుగైన ఫామ్, రన్ రేట్‌తో దూసుకుపోతుండటంతో, ఈ సీజన్‌లో కోల్‌కతా ప్లేఆఫ్స్‌కు చేరడం దాదాపు అసాధ్యమనే విశ్లేషణలు వినిపిస్తున్నాయి.

RNI.No. TELTEL/2010/32434
ఆక్షింపేత్రం
ఎడిటర్: గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

సినిమా CINEMA





విడాకులు వచ్చే వరకు నటించను

తనపై ట్రోల్స్ రావడంపై కన్నీటి పర్యంత అయిన జయం రవి

తాను ఎన్నో రోజులుగా సహనంతో ఉంటున్నానని.. వ్యక్తిగత విషయాల ఎక్కడా మాట్లాడలేదని నటుడు జయం రవి అన్నారు. ఇప్పుడు మాట్లాడాల్సిన సమయం వచ్చిందన్నారు. తాజా పరిణామాలపై ఆయన మీడియా ముందు మాట్లాడుతూ...తన పిల్లలకు కూడా తనని దూరం చేశారని కన్నీరు పెట్టుకున్నారు. ఇంతకాలం నా వ్యక్తిగత జీవితాన్ని మీతో పంచుకోనందుకు క్షమించండి. విడాకులు వచ్చే వరకూ నా సినిమాలు ఏవీ విడుదల కావు. అప్పటి వరకూ నేను కూడా నటించలేను. నాకు జరిగిన అవమానాలు ఇక భరించడం నా వల్ల కాదు. నన్ను ఇబ్బంది పెట్టాలని చూసేవారు ఆపేవరకూ నేను నటించలేను. ఆఫీసులోనే ఉంటాను. రండి.. ఎంతగా ఇబ్బందిపెడతారో పెట్టండి. ఇకపై నేను మౌనంగా ఉండాలని అనుకోవడం లేదు అంటూ ఎమోషన్ అయ్యారు. నాకు విడాకులు వస్తాయా.. రావా అనేది పక్కన పెడితే నాపై జరుగుతోన్న ట్రోలింగ్ నన్ను బాధిస్తోంది. నా కెరీర్‌లో 95 శాతం చిత్రాలు హిట్. ఎంతో కష్టపడి ఈ స్థాయికి వచ్చా. మహిళల హక్కుల కోసం ఎన్నో పోరాటాలు చేశా. అలాంటి నాపై ఎన్ని నిందలు వేస్తున్నారు. నా పిల్లలకు మంచి భవిష్యత్తు ఉండాలని నేను లక్షలు పెట్టివాళ్లను చదివించాను. వాళ్లపై నాకున్న ప్రేమ గురించి ఎవరికీ ఏమీ తెలియదు. నాకు ప్రేమలేదని రాసేస్తున్నారు. అవి ఎంత బాధిస్తోయో మీకేం తెలుసు అని బాధపడ్డారు. కేవలం ట్రోలింగ్ కారణంగానే తన స్నేహితురాలు కెనీషాను కోల్పోయానని అన్నారు. ఆమె ఎన్నో వేధింపులు ఎదుర్కొందన్నారు. ఇక తన వ్యక్తిగత జీవితంలో అడ్డంకులు అన్నీ తొలగిపోయిన తర్వాత కచ్చితంగా నటిస్తానని రవిమోహన్ చెప్పారు.

క్రమశిక్షణ కలిగిన నటుడు విజయ్: మాళవిక

కోలీవుడ్ అగ్ర కథానాయకుడు, తమిళనాడు సీఎం విజయ్‌పై నటి మాళవిక మోహనన్ ప్రశంసలు కురిపించారు. విజయ్‌తో కలిసి మాస్టర్ సినిమాలో నటించిన ఆమె ఆయనతో తనకున్న స్నేహం గురించి తాజాగా ఓ ఇంటర్వ్యూలో పంచుకున్నారు. ఆ షూటింగ్‌లోనే విజయ్‌ను తొలిసారి కలిసినట్లు చెప్పారు. మాస్టర్' సినిమా మొదటిరోజు షూటింగ్‌లోనే చాలా కష్టమైన సీన్ చేయాల్సి వచ్చింది. నా డైలాగ్స్ మీదే దృష్టిపెట్టాను. ఆయన మాత్రం ఎలాంటి కష్టమైన సీన్‌లో నటించాల్సి వచ్చినా చాలా ప్రశాంతంగా ఉంటారు. ప్రతి విషయాన్ని గమనిస్తూ పూర్తిగా పని పైనే ఫోకస్ చేస్తారు. చాలా సరదాగా ఉంటారు. ఎప్పుడు అవసరం వచ్చినా ఫోన్ చేయగలిగే స్వేచ్ఛ ఇచ్చారు. అంత పెద్ద స్టార్ అయినప్పటికీ అలా అందుబాటులో ఉండడం చాలా గొప్ప విషయం అని చెప్పారు. విజయ్ క్రమశిక్షణ తనపై ప్రభావం చూపిందని ఆమె అన్నారు. 'మోహన్‌లాల్, రజనీకాంత్, విజయ్ లాంటి సీనియర్ నటుల సినిమాల్లో పనిచేయడం వల్ల ఎన్నో విషయాలు నేర్చుకోవచ్చు. ఉదయం 7 గంటలకు కాల్‌షీట్ ఉంటే 6:55కే సెట్స్‌లో ఉంటారు. అలాంటి వారి వల్ల నిర్మాతలకు డబ్బు వృథా కాదు అని తెలిపారు. 'మాస్టర్' సినిమాలో విజయ్‌తో కలిసి డ్యాన్స్ చేసే అవకాశం రాలేదని సరదాగా ఇప్పటికీ ఆయనతో చెబుతుంటానని మాళవిక నవ్వుతూ చెప్పారు.

రవితో రిలేషన్స్ వదులుకుంటున్నా

ట్రోల్స్ భరించలేక..చెన్నై వదిలి వెళుతున్నా

గాయని కెనీషా సుదీర్ఘ పోస్ట్

తమిళ నటుడు జయం రవి (రవి మోహన్)తో రిలేషన్‌లో ఉన్నట్లు వస్తోన్న వార్తలపై కెనీషా స్పందించారు. రవితో తన రిలేషన్‌కు ముగింపు పలికినట్లు పరోక్షంగా చెప్పారు. ఈ మేరకు ఇన్‌స్టా వేదికగా సుదీర్ఘ పోస్ట్ పెట్టారు. ఈ వార్తలతో తీవ్ర మనస్తాపానికి గురయ్యానని చెప్పిన ఆమె.. చెన్నై వదిలి వెళ్లిపోతున్నట్లు తెలిపారు. తనకెంతో ఇష్టమైన సంగీతాన్ని కూడా వదులుకుంటున్నట్లు చెప్పారు. ఇన్‌స్టా ఖాతాను డిలీట్ చేస్తున్నట్లు ప్రకటించారు. ఇప్పటికే నేను ఎన్నోసార్లు చెప్పాల్సిన దానికంటే ఎక్కువే చెప్పాను. ఈ కథలోకి నేను ఎంతో ప్రేమతో అడుగుపెట్టాను. కానీ ఇప్పుడు నిశ్శబ్దంతో వెనుదిరుగుతున్నాను. కొన్నిసార్లు ప్రపంచం మొత్తం అహంకారాలు, అవాస్తవ కథనాలతో నిండిపోతుంది. అక్కడ మంచితనానికి చోటు కూడా ఉండదు. అలాంటి పరిస్థితుల్లో ప్రేమ కూడా భారంగా మారుతుంది. ఒక మనిషిని రక్షించే ప్రయత్నంలో నేను చాలా కోల్పోయాను. కానీ నాకు ఇప్పుడు ఒక విషయం స్పష్టంగా అర్థమైంది. ప్రదర్శనలకే ప్రాధాన్యమిచ్చే ఈ లోకంలో మంచితనానికి విలువ లేదని అన్నారు. అతడు ఇక పూర్తిగా మీవాడే'. దీనిపై ఇక ఎలాంటి వివరణలు ఇవ్వను. ఇకపై నేను యుద్ధాలు చేయలేను. పోరాడనూ లేను. మంచి వ్యక్తులకు జీవించడానికి ఒక అవకాశం ఇవ్వాలని అనుకోవడం, వారికి అండగా నిలబడాలని ముందుకురావడం నా అమాయకత్వం. కానీ ఈ ప్రపంచం కేవలం అబద్దాల కోరులు, మాయగాళ్లతో నిండిపోయింది. నేను అతడిని పూర్తిగా వదులుకుంటున్నాను. అలాగే, ఇప్పటివరకూ తీసుకున్న బాధ్యతలన్నింటి నుంచి వైదొలుగుతున్నా. ఈలోకంలో త్యాగాలు చేసిన జీవితంలోని నిజాల కంటే.. భావోద్వేగాలతో అల్లిన కథలనే జనం నమ్ముతారు. మొత్తానికి మీరు కోరుకున్నదే జరిగిందని అంటూ నేను ఓడిపోయాను. చెన్నై వదిలి వెళ్లిపోతున్నాను. నా సంగీతాన్ని, నా థెరపీని, నా జీవితానికి సంబంధించిన ప్రతిదాన్ని వదిలేస్తున్నాను. తన భార్య ఆర్తి నుంచి విడిపోతున్నట్లు రవిమోహన్ 2024లో ప్రకటించారు. ఆ క్రమంలోనే.. గాయని కెనీషాతో రిలేషన్‌షిప్‌లో ఉన్నారంటూ రూమర్స్ వచ్చాయి.

Printed Published and owned by Golla Ramesh, No.8-4-111, NG. Colony, Ramagiri, Nalgonda-508001 Telangana State, Printed at Prabhu publication H.No.6-4-111. NC Colony Ramaghir, Nalgonda-508001 Telangana State Publisheds H.No.6-4-111. NG. Colony, Ramagiri, Netponde-508001 Telanagan Stsos, Editor T Golla RN.No. TELTEL/201002434